# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
31-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 13

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## నా ఉన్నతికి కారణం కేసీఆర్!

ఆయన ఉక్కుపాదంతో పుట్టుకొచ్చిన నేతను నేను

గులాబీ బాస్ కు క్రెడిట్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

బహుముఖ వ్యూహంతో తెలంగాణ ముఖ్యమంత్రి



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** రాజకీయాల్లో సానుభూతి, సెంటిమెంట్ అనేది ప్రధాన అస్త్రాలు. ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా ఇబ్బంది పెడితే ఆయనపై సానుభూతి రావడం ఖాయం. అది ఏ రంగంలోనైనా సాధ్యం.

2లో

## పవన్ కళ్యాణ్ కు వీర జవాన్ తల్లిదండ్రుల విజ్ఞప్తి!

కుమారుడి వైకుంఠ సమారాధనకు రావాలని ఆహ్వానం



3లో

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** గత ఏడాది ఆపరేషన్ సింధూర్ లో చనిపోయాడు తెలుగు జవాన్ మురళి నాయక్. వీరమరణం పొంది ఏడాది సమీపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు కీలక నిర్ణయం తీసుకున్నారు. స్వగ్రామంలో వైకుంఠ అన్న సమారాధన ఏర్పాటు చేయనున్నారు.

## ఉద్యకారులు లేకుంటే మనమంతా లేనట్లే

సిఎం, మంత్రులు కూడా ఉండేవారా?

వారికిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

మండలిలో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి30: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి విజ్ఞప్తి చేశారు. సోమవారం శాసనమండలిలో

2లో

## కోమటిరెడ్డి రెడ్ బుక్!



రెడ్ బుక్.. ఏపీలో ప్రధానంగా వినిపించే పేరు ఇది. కానీ ఇప్పుడు తెలంగాణలో సైతం అది వినిపిస్తోంది. అలాగని రాజకీయ ప్రత్యర్థుల కోసం కాదు అది. సొంత పార్టీలో ఉంటూ.. సొంత పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గర డబ్బులు తీసుకుంటూ.. పనిచేయకుండా.. ఇచ్చిన డబ్బులు పంచకుండా.. ప్రత్యర్థులతో చేతులు కలిపిన వారి పేర్లు రాసుకున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

కాంగ్రెస్ లో కలెక్షన్ వీరుల పేర్లు రాసుకున్న రాజగోపాల్ రెడ్డి

తన వెంట పార్టీ మారేందుకు చాలామంది డబ్బులు డిమాండ్

తీరా ఇచ్చాక ప్రత్యర్థులతో చేతులు కలిపి నష్టం

అటువంటి వారికి నామినేటెడ్ పదవుల్లో నో ఛాన్స్

మునుగోడులో నయా రాజకీయం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** అటువంటి వారికి ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు. నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా... అదేమని అడిగిన వారికి.. ఇదిగో మీరు తీసుకున్న నగదు జాబితా.. ఇదిగో మీరు ప్రత్యర్థులతో చేసుకున్న ఒప్పందం అంటూ బయట పెట్టేసరికి షాక్ తింటున్నారు. అమ్మో రెడ్ బుక్ అంటూ భయపడిపోతున్నారు.

**లక్షల వసూలు..**

మునుగోడు అంటే ముందుగా గుర్తొచ్చే పేరు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. గత కొన్నేళ్లుగా ఆ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. అయితే ఆయన తరచూ పార్టీలు మారుతూ వచ్చారు.

- మిగతా 2వ పేజీలో

## పులివెందుల లేకుంటే?

పునర్విభజనతో పోయే అవకాశం

జగన్మోహన్ రెడ్డి పరిస్థితి ఏంటి?

ఆప్షన్ గా కమలాపురం, జమ్మలమడుగు






వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అసెంబ్లీ సీటు లేకుండా చేస్తారా? పునర్విభజనలో పులివెందుల నియోజకవర్గాన్ని రిజర్వుడు నియోజకవర్గంగా మార్చుతారా? అలా జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత? ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా దీనిపైనే పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** అయితే కూటమిపరంగా ప్రయత్నాలు జరగవచ్చు కానీ.. జగన్మోహన్ రెడ్డికి మాత్రం వేరే ఆప్షన్ ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది.

- మిగతా 2వ పేజీలో



## అంతా మీకేనా?..

ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటి?!

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసహనంతో రగిలిపోతున్నారు. మంత్రివర్గంలో స్థానం ఆశించి ఆయన భంగపడిన సంగతి తెలిసింది. అందుకే వరుసగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వస్తున్నారు. ఈరోజు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి.

సొంత ప్రభుత్వం పై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫైర్

సీఎం, మంత్రుల నియోజకవర్గాలకే నిధులా..

ఇలా అయితే పదవుల్లో ఉండి ఏం లాభం అంటూ ఆగ్రహం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**ఎమ్మెల్యేలపై కొనసాగుతున్న వివక్షపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లుల కోసం మంత్రులను, ముఖ్యమంత్రిని అడుక్కోవాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రాజగోపాల్ రెడ్డి కామెంట్స్ చూస్తుంటే మాత్రం ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో రగిలిపోతున్నట్లు అర్థమవుతుంది.

- మిగతా 2వ పేజీలో

## రెండు చోట్ల విజయ్ పోటీ!

పవన్ కళ్యాణ్ ను ఫాలో అవుతున్న టివికె అధినేత

గట్టిగానే తలపడుతున్న డిఎంకె, అన్న డీఎంకే కూటమి

త్రిముఖ పోటీతో రసవత్తరంగా తమిళనాడు రాజకీయం



క్రైమ్ మిర్రర్, చెన్నై: ఏపీ డిప్యూటీ సీఎం ఫాలో అవుతున్నారు డీవీకే అధినేత విజయ్. సినిమాల్లో మాదిరిగానే పవన్ చర్యలు విజయ్ ను ప్రభావితం చేసినట్టు ఉన్నాయి. అందుకే ఆయనను అనుసరిస్తున్నారు విజయ్. అయితే పవన్ కు భిన్నంగా రాష్ట్రవ్యాప్తంగా ఒంటరి పోరుకు సిద్ధమయ్యారు విజయ్. కానీ పెరంబురుతో పాటు తిరుచిరాపల్లి నుంచి పోటీకి దిగుతున్నారు విజయ్. గతంలో పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసిన విషయం తెలిసిందే. 2019 ఎన్నికల్లో భీమవరం తో పాటు గాజువాక నుంచి పోటీ చేశారు పవన్ కళ్యాణ్. ఆ రెండు చోట్ల కూడా ఓడిపోయారు.

3లో

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు

సమాంతర ప్రభుత్వాలు నడిడిపిన మావోయిస్టులు

నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా

## పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

ఇదొక క్రూరమైన ఆయుధం

విమర్శకుల నోళ్లు మూయించే కుట్ర

హేట్ స్పీచ్ బిల్లుపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు' పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును పౌర స్వేచ్ఛను హరించే ఒక 'క్రూరమైన ఆయుధం'గా కేటీఆర్

2లో





# నా ఉన్నతికి కారణం కేసీఆర్!

చివరికి కుటుంబంలో అణచివేతకు గురి అయినా అదే ఫార్ములా వర్తిస్తుంది. ఇక రాజకీయాల గురించి చెప్పనవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పెట్టింది అని జగన్మోహన్ రెడ్డి పై విపరీతమైన సెంటిమెంట్ వచ్చింది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేసినందుకు ఆయనపై విపరీతమైన సానుభూతి పనిచేసింది. అంతెందుకు ఒక సాధారణ నేతగా ఉన్న రేవంత్ రెడ్డి పై వేధింపులు, కేసులే ఆ ఉన్నత స్థానంలో నిలబెట్టాయి. అందుకే తన ఎదుగుదల క్రెడిట్ ను కెసిఆర్ కు ఇస్తున్నారు రేవంత్ రెడ్డి. ఈరోజు శాసనసభలో కూడా దానిపైనే కీలక ప్రకటన చేశారు. కెసిఆర్ లేనిదే తాను లేనట్టు మాట్లాడారు రేవంత్ రెడ్డి. కేవలం కెసిఆర్ అణచివేత నుంచి తన నాయకత్వం పుట్టుకు వచ్చిందని గుర్తు చేశారు.

**విపరీతమైన సానుభూతి..**

ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి టార్గెట్ అయ్యారు. గులాబీ పార్టీ హయాంలో ఏకంగా ఆయన ఇంటికి వెళ్లి గలాటా సృష్టించారు అప్పటి పోలీసులు. అలా జైల్లో పెట్టి అడుగడుగునా అణచివేయాలని కెసిఆర్ చూశారు. రేవంత్ పేరు పలికేందుకు కూడా ఇష్టపడేవారు కాదు. కానీ కెసిఆర్ తన విషయంలో చూపించిన అణచివేతతో రేవంత్ రెడ్డిలో ఒక రెబల్ ఇమేజ్ వచ్చింది. కెసిఆర్ లాంటి బలమైన నేతను ఢీకొనే మొనగాడు రేవంత్ మాత్రమేనని తెలంగాణ ప్రజలు విశ్వసించేదాకా పరిస్థితి వచ్చింది. తన పట్ల ప్రజల్లో సానుభూతి రావడానికి కారణం కేసీఆర్ అని ఇప్పటికీ రేవంత్ ప్రకటిస్తున్నారు అంటే ఆయనలో ఉన్న పరిణితి అర్థం అవుతోంది. రేవంత్ పేరు పలికేందుకు కూడా ఇష్టపడని కేసీఆర్ లోలోపల మాత్రం అతడినే ప్రత్యర్థిగా ఎంచుకున్నారు. ఆయన ప్రత్యర్థిగా ఎంచుకున్న తరువాతనే రేవంత్ రెడ్డి విశ్వరూపం చూపించారు.

**ఆయనకు మించి వ్యూహకర్తగా..**

కెసిఆర్ హయాంలో ఇంద్రుడు చంద్రుడు అంటూ పొగిడారు విశ్లేషకులు. ఆయనను ఒక వ్యూహకర్తగా ఆకాశానికి ఎత్తేసారు. కానీ ఈ క్రమంలోనే ఆయన ఆలోచనలు మారాయి. కెసిఆర్ బయటకు చెప్పకుండానే రేవంత్ ను ప్రత్యర్థిగా మార్చి ప్రజల ముందు ఉంచారు. ప్రజల ముందు ఒక నాయకుడిగా నిలబెట్టిన ఘనత మాత్రం కెసిఆర్ ది. ప్రస్తుతం కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారు. అయినా విడిచిపెట్టడం లేదు రేవంత్ రెడ్డి. కుటుంబ సభ్యుల గృహనిర్బంధం చేశారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు రేవంత్. అసెంబ్లీకి రాకుండా, ప్రజల్లోకి వెళ్లకుండా కేసీఆర్ను అడ్డుకుంటున్నది ఎవరని ఆయన ప్రశ్నించారు. అసలు ఫీల్డ్ లో లేని నాయకుడి గురించి ఎప్పుడూ చర్చించాల్సిన అవసరం లేదు అని తెలంగాణ సమాజానికి తనదైన సంకేతాలు పంపారు రేవంత్ రెడ్డి.

### అనుమానాలు.. సంకేతాలు

ఒకవైపు కేసీఆర్ కు క్రెడిట్ ఇస్తూనే.. ఆయన బయటకు రాకపోవడం వెనుక ఏదో అంతర్గత కుట్ర ఉన్నట్లు రేవంత్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నియంత పాలనను గుర్తు చేస్తూనే ఆయన పట్ల సానుభూతి చూపుతున్నారు. కెసిఆర్ ప్రస్తుతం రాజకీయంగా మౌనంగా ఉండవచ్చు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఆయనను వదలడం లేదు. కెసిఆర్ అనే పదం ఏడాది తర్వాత వినిపిస్తోందని రేవంత్ చెబుతున్నారు. కానీ నిరంతరం రేవంత్ ఆయన గురించే మాట్లాడుతున్నారు. అంటే తెరవెనుక జరుగుతున్న కుట్రలను దృష్టిలో పెట్టుకొని రేవంత్ కెసిఆర్ అనే పదాన్ని సజీవంగా ఉంచుతున్నారన్న అనుమానాలు ఉన్నాయి. కానీ కెసిఆర్ విషయంలో బహుముఖ వ్యూహంతో రేవంత్ ఉన్నట్లు అర్థమవుతోంది.

# ఉద్యకారులు లేకుంటే మనమంతా లేనట్లే

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ విజయ శాంతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయినా.. ఇంకా ఉద్యమకారులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు సైతం అమలు కాలేదన్నారు. ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్సీ విజయశాంతి గుర్తుచేశారు. ఆయా కుటుంబాలకు నెలకు రూ.25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని హామీ సైతం ఇచ్చామని ప్రభుత్వానికి వివరించారు. ఉద్యమకారులకు మనం తొలి ప్రాధాన్యం ఇస్తామని భరోసా కూడా ఇచ్చామని ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఉద్యమకారులు తమను ప్రశ్నిస్తున్నారని శాసనమండలి వేదికగా ఎమ్మెల్సీ విజయశాంతి వివరించారు. ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తి వేసి జూన్ 2వ తేదీ నాటికి వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇస్తామని హామీ ఇచ్చామని.. అది కూడా ఇంకా నెరవేరలేదని విజయశాంతి చెప్పారు. ఉద్యమకారులు లేకపోతే సీఎంలు, మంత్రులు ఉండేవారా? అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఆ బాధ్యతను కాంగ్రెస్ నెరవేరిస్తే మరో చరిత్ర అవుతుందని.. పట్టించుకోకుంటే చారిత్రక తప్పిదం అవుతుందని విజయశాంతి పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్సీ విజయశాంతి సూచించారు

# అంతా మీకేనా?..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని గులాబీ పార్టీ భావిస్తోంది. సరిగ్గా అటువంటి సమయంలోనే సొంత ప్రభుత్వం పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు రాజగోపాల్ రెడ్డి. అయితే ఇప్పుడు ఎమ్మెల్యేల ప్రస్తావన తీసుకొస్తూ సరికొత్తగా నిలదీసే ప్రయత్నం చేయడం విశేషం.

**ఆ పాయింట్ తో నిలదీత**

సాధారణంగా ముఖ్యమంత్రితో పాటు మంత్రుల నియోజకవర్గాలకు నిధుల కేటాయింపు అధికంగా ఉంటుంది. వారితో పోల్చుకుంటే సాధారణ ఎమ్మెల్యేలకు నిధులు తక్కువ చేస్తూ ఇస్తుంటారు. ఇప్పుడు ఇదే పాయింట్ను పట్టుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విరుచుకుపడ్డారు ప్రభుత్వంపై.. నిధులన్నీ ముఖ్యమంత్రి, మంత్రుల నియోజకవర్గాలకు కేటాయిస్తే.. మిగతా ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై తీవ్ర వివక్ష చూపుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి పనులన్నీ ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల నియోజకవర్గాలకు.. సీఎం రేవంత్ రెడ్డి



సొంత నియోజకవర్గం కొడంగల్ కు కేటాయిస్తున్నారని.. అటువంటప్పుడు మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి ఏంటని నిలదీసినంత పని చేశారు రాజగోపాల్ రెడ్డి. ఒక శాసనసభ సభ్యుడిగా తన ప్రాంత ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉండదా అంటూ ప్రశ్నించారు.

**ఉత్తమ్ కుమార్ పై ఆగ్రహం**

మరోవైపు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై కూడా విరుచుకుపడ్డారు రాజగోపాల్ రెడ్డి. హుజూర్ నగర్ లో మంత్రి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తున్నారని.. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక లిఫ్ట్ పెడుతున్నారని.. కానీ తమ నియోజకవర్గానికి ఒక లిఫ్టు లేదని.. కాలువ లేదని.. చెరువు లేదని.. ఇలా అయితే మునుగోడు ప్రజలు ఏం కావాలని ప్రశ్నించారు. తనను ఎన్నుకున్న ప్రజలకు ఏం చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రభుత్వం ఉండి కూడా ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు రాజగోపాల్ రెడ్డి. అటువంటప్పుడు ఈ పదవిలో ఉండి ఏం లాభం అని ప్రశ్నించారు. అయితే కేవలం మంత్రి పదవి పై ఉన్న సంకేతంతోనే రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సొంత పార్టీపై సీనియర్ ఎమ్మెల్యే ఎలా తిరుగుబాటు చేసినంత పని చేశారు. చూడాలి దీనిపై ఏం జరుగుతుందో..



# పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తన విమర్శకుల నోళ్లు మూయించేందుకే ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 'అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. ఇది కచ్చితంగా దుర్వినియోగానికి దారితీస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. బిల్లులో ఉపయోగించిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం','సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ పరిమితులు లేవని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శిస్తే వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం పొంచి ఉందన్నారు'శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. కేవలం ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలని, విమర్శ లేదా వ్యంగ్యం శిక్షార్హం కాదని కోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. ఈ పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(జీ) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటి..?'అని కేటీఆర్ ప్రశ్నించారు. వెంటనే ఈ బిల్లును పున: పరిశీలించాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అణచివేత ధోరణిని వీడాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కోమటిరెడ్డి రెడ్ బుక్!

ఈ క్రమంలో కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు ఆయన వద్ద లక్షలకు లక్షలు వసూలు చేశారు. ఇప్పుడు నామినేటెడ్ పదవుల కోసం ఆయన వైపు ఆశగా చూస్తున్నారు. అయితే ఇదిగో మీ ట్రాక్ రికార్డ్ అంటూ ఓ బుక్ తీసుకొని చూపిస్తుండడంతో వారికి షాక్ తప్పడం లేదు. రాజగోపాల్ రెడ్డి పార్టీ మారిన ప్రతిసారి వారికి డబ్బులు పంపకాలు చేయక తప్పలేదు. అటువంటి వారికి ఇప్పుడు పదవులు ఇచ్చే అవకాశం లేదని రాజగోపాల్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. దీంతో వారికి ఏం చేయాలో తెలియక పాలు పోవడం లేదు.

**కాంగ్రెస్ ద్వారా పొలిటికల్ ఎంట్రీ...**

2009లో కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు రాజగోపాల్ రెడ్డి. ఆ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2016లో కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్సీ అయ్యారు రాజగోపాల్ రెడ్డి. 2018 ఎన్నికల్లో మునుగోడు నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ అక్కడకు కొద్ది రోజులకు కాంగ్రెస్ పార్టీని విభేదించి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. కానీ ఆ ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ఓడిపోయారు. 2023 ఎన్నికలకు ముందు తిరిగి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆ ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవి ఒప్పందం ఆయన కాంగ్రెస్లో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు సమీపిస్తుంది. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే రాజగోపాల్ రెడ్డి ఓ విషయంలో తీరని బాధతో ఉన్నారట. ఆయనకు పార్టీలో చాలామంది నేతలు డబ్బులు డిమాండ్ చేశారట. కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిన క్రమంలో మునుగోడు లో ద్వితీయ శ్రేణి నాయకులు చాలామంది ఆయన వద్ద లక్షల రూపాయలు డబ్బులు తీసుకున్నారు. దిగువ స్థాయి నేతలకు పంచుతామని చెప్పి ఐదు లక్షల రూపాయలకు తక్కువ కాకుండా తీసుకున్నారని తెలుస్తోంది. కానీ అలా ఐదు లక్షలు తీసుకున్నవారు.. తాము మూడు లక్షలు ఉంచుకొని.. మిగతా రెండు లక్షల రూపాయలను మాత్రమే ముట్ట చెప్పారు. సచ్చినోడి పెళ్లికి వచ్చిందే కట్నం అన్నట్టు రాజగోపాల్ రెడ్డి వద్ద అందిన విధంగా దోచుకున్నారట. అయితే ఇలా డబ్బులు తీసుకున్న చాలా మంది రాజకీయ ప్రత్యర్థులతో చేతులు కలిపి రాజగోపాల్ రెడ్డిని ఓడించారట. మునుగోడు ఉప ఎన్నికలో ఇలా ప్రత్యర్థులతో చేతులు కలిపి చాలామంది నేతలు రాజగోపాల్ రెడ్డికి ద్రోహం చేశారట.

**నామినేటెడ్ పదవుల్లో నో ఛాన్స్..**

ప్రస్తుతం రాజగోపాల్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు. ఆయన ఇష్ట ప్రకారమే ఇప్పుడు నామినేటెడ్ పదవులు ఇస్తున్నారు. అయితే తాము పార్టీ కోసం కష్టపడ్డామని చాలామంది నేతలు ఆయన వద్దకు వెళు తున్నాను. తమకు పదవులు ఇవ్వాలని కోరుతున్నారు. అప్పుడే కోమటిరెడ్డి ఒక బుక్ బయటకు తీస్తున్నారు. అందులో ఒక్కొక్కరి చరిత్ర చదివి బయట పెడుతున్నారు. ఇదిగో ఇంత తీసుకున్నారు. పార్టీ మారిన క్రమంలో తన వెంట వచ్చేందుకు ఇంత మొత్తంలో మీకు అందింది. అయినా సరే మీరు పార్టీకి న్యాయం చేయలేదు. పార్టీకి అనుకూలంగా పనిచేయలేదు. అని రాజగోపాల్ రెడ్డి చెబుతుండడంతో వారు షాక్ కు గురవుతున్నారు. అలాగని నిజంగా పనిచేసిన వారికి రాజగోపాల్ రెడ్డి నామినేటెడ్ పదవులు కేటాయిస్తున్నారు. తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. ఏపీ పొలిటికల్ సర్కిల్ నారా లోకేష్ రెడ్బుక్ హల్చల్ చేస్తుండగా.. తెలంగాణలో మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెడ్ బుక్ సొంత పార్టీ వారిని సెగలు పుట్టిస్తోంది.

# పులివెందుల లేకుంటే?




రాజకీయ వ్యూహంలో భాగంగా ఈ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉంది. తప్పకుండా ప్రభావం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డి పై ఉంటుంది.

**అప్పట్లో కాంగ్రెస్ కు లబ్ధి..**

2009లో చివరిసారిగా నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఆ సమయంలో కేంద్రంలో కాంగ్రెస్ ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతోంది. అప్పట్లో తెలుగుదేశం పార్టీ కీలక నాయకుల నియోజకవర్గాలు తారుమారు అయ్యాయి. వారి నియోజకవర్గాల్లో మార్పులు సంతరించుకున్నాయి. కొందరి నియోజకవర్గాలు కనుమరుగయ్యాయి. మరికొందరి నియోజకవర్గాల్లో మండలాలు వేరువేరు నియోజకవర్గాల్లో చేరాయి. ఆపై రిజర్వేషన్లు కేటాయించడంతో వారు పోటీ చేసేందుకు అర్హత కోల్పోయారు. కొత్త నియోజకవర్గాల్లో రాజకీయం మొదలుపెట్టి ఆశించిన స్థాయిలో పట్టు సాధించలేకపోయారు. అలా అప్పట్లో నియోజకవర్గాల పునర్విభజన కాంగ్రెస్ పార్టీకి గొప్ప రాజకీయ ప్రయోజనం కల్పించింది. కచ్చితంగా కూటమి ఇప్పుడు అదే పని చేస్తుంది.

**ఆ రెండు నియోజకవర్గాల్లో..**

ఒకవేళ పులివెందుల నుంచి పోటీకి జగన్ మోహన్ రెడ్డికి అవకాశం లేకుంటే మాత్రం.. ఆయనకు కమలాపురం, జమ్మలమడుగు రూపంలో అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే దశాబ్దాల కాలం కడప జిల్లాను ఏలింది రాజశేఖర్ రెడ్డి కుటుంబం. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదని కూటమి చెబుతోంది. కానీ జగన్మోహన్ రెడ్డిని పులివెందుల లేకుండా చేస్తే మాత్రం ఆయనకు సింపతి వర్కౌట్ అయ్యే అవకాశం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవవచ్చు.. ఓడిపోవచ్చు కానీ.. జగన్మోహన్ రెడ్డి కడప జిల్లాలో ఏ నియోజకవర్గంలో పోటీ చేసిన గెలుపు ఖాయం అన్న విశ్లేషణలు ఉన్నాయి. అయితే అంతటి అవకాశం జగన్మోహన్ రెడ్డికి కూటమి ఇస్తుందా అనేది ఒక అనుమానం. పులివెందులను మార్చితే భయంతో మార్చారని వైసీపీ నుంచి విమర్శ వస్తుంది. అందుకే దాని జోలికి పోయే అవకాశం లేదు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### మొన్నటి ఎన్నికల్లో ఘోర పరాజయం

మొన్నటి ఎన్నికల్లో కడప జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. కేవలం మూడు అసెంబ్లీ సీట్లతో సరిపెట్టుకుంది. జగన్మోహన్ రెడ్డి మెజారిటీ కూడా గణనీయంగా తగ్గింది. ఈ పరిస్థితుల్లో పునర్విభజన జరిగితే కచ్చితంగా పులివెందులపై దృష్టి పెడుతుంది కూటమి ప్రభుత్వం. ప్రస్తుతం ఆ నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. వాటి విభజన ఖాయంగా తెలుస్తోంది. ఒకవేళ పులివెందుల మహిళలకు రిజర్వేషన్ చేసినా.. ఎస్సీలకు రిజర్వ్ అయినా జగన్మోహన్ రెడ్డికి చాలా కష్టం. ఆయన పోటీ చేసేందుకు అర్హత కోల్పోతారు. మరోవైపు రాజశేఖర్ రెడ్డి కుటుంబ హవా కూడా తగ్గింది కడప జిల్లాలో. అందుకు జడ్పిటిసి ఉప ఎన్నికలే నిదర్శనం.




# రెండు చోట్ల విజయ్ పోటీ!

(మొదటి పేజీ తరువాయి)

అప్పటినుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు రాజకీయ ప్రత్యర్థులు పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేసుకోవడం ప్రారంభించాయి. రెండు చోట్ల ఓడిపోయిన నేతగా చిత్రీకరించాయి. అయితే ఇప్పుడు అదే ఫార్ములాను విజయ్ అనుసరిస్తుండడం విశేషం.

**అది ఉత్త ప్రచారమే..**

తమిళనాడు విషయంలో భారతీయ జనతా పార్టీ పవన్ కళ్యాణ్ కు కీలక బాధ్యతలు కట్టబెట్టినట్లు ప్రచారం నడిచింది. ముఖ్యంగా విజయ్ ను బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏలోకి తీసుకొచ్చేందుకు పవన్ మధ్యవర్తిత్వం వహించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ద్రవిడ సిద్ధాంతం దృష్ట్యా విజయ్ అంతటి సాహసాన్ని చేయలేనని తేల్చి చెప్పినట్లు సమాచారం. అయినా సరే పవన్ వెనక్కి తగ్గలేదని.. తన విషయంలో ఎదురైన పరిణామాలను వివరించే ప్రయత్నం చేసినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఒంటరి పోరాటానికి విజయ్ మొగ్గు చూపడం ద్వారా పవన్ కళ్యాణ్ చర్చలు జరిపారన్న వార్త అవాస్తవం అని తేలిపోయింది.

**బలమైన కూటముల మధ్య..**

ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో తమిళనాడులో త్రిముఖ పోటీ నెలకొంది. ఒకవైపు అధికారిక డీఎంకే కూటమి మరోవైపు బిజెపి భాగస్వామిగా ఉన్న అన్న డీఎంకే



కూటమి.. ఇంకోవైపు విజయ్ పార్టీ ఒంటరి పోరాటంతో రసవత్తరంగా సాగనుంది తమిళనాడు రాజకీయం. అయితే విజయ్ చీల్చే ఓట్లు ఇప్పుడు కీలకం. ఆయన ఇప్పుడు గెలుపు ఓటములను నిర్దేశించగలరు. అయితే ఒంటరి పోరాటం అనే మాట కూడా విజయ్ సాహసం అనే చెప్పాలి. రెండు బలమైన కూటముల మధ్య విజయ్ నిలుస్తున్నారు అంటే చిన్నమాట కాదు. అది కూడా ఒంటరి పోరాటానికి దిగడం అంటే భారీ వ్యూహంతో ఆయన ముందుకెళ్తున్నట్టే అని అర్థమవుతుంది.

**బిజెపి కొత్త గోల..**

మరోవైపు అన్నాడీఎంకే భారతీయ జనతా పార్టీకి 27 సీట్లు కేటాయించింది. అయితే బలం లేని చోట్ల బీజేపీకి అవకాశం ఇచ్చినట్లు ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. గతంలో చెన్నై నగరం పరిధిలో 16 అసెంబ్లీ స్థానాల్లో బిజెపి ఓటు షేర్ పెంచుకుంటూ వచ్చింది. కానీ ఆ 16 స్థానాల్లో కేవలం ఒక్క సీటు మాత్రమే బిజెపికి కేటాయించినట్లు తెలుస్తోంది. ఇది పొత్తు ధర్మానికి విఘాతం అని అన్నామలై గట్టిగానే చెబుతున్నారట. దీనిపై బీజేపీ పెద్దలకు ఫిర్యాదు చేసేందుకు ఆయన సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే డీఎంకే కూటమి పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు కానీ.. లోకల్ ఎమ్మెల్యేల పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోవడం డీఎంకేకు మైనస్. అయితే తమిళనాడు ప్రజల నాడి పట్టుకోవడం అంటే చాలా కష్టం. ఎందుకంటే అక్కడ త్రిముఖ పోటీ ఉంది. ఏ పార్టీ నిలుస్తుందో? ఏ పార్టీ ఓడిపోతుందో? సులువుగా చెప్పలేం. అయితే మొన్న వచ్చిన ఓ సర్వేలో విజయ్ పార్టీ ప్రభావం అధికంగా ఉంటుందని.. యువత ఎక్కువగా అటువైపు మొగ్గు చూపుతున్నారని తేల్చడం విశేషం. అయితే విజయ్ గెలవలేరు కానీ.. ఓడిపోతూ ఓడిపోతూ ఎవరి ఓట్లకు గండి కొడతారో తెలియదు.

# పవన్ కళ్యాణ్ కు వీర జవాన్ తల్లిదండ్రుల విజ్ఞప్తి!

ఏప్రిల్ 14న మురళి నాయక్ సొంతూరు సత్యసాయి జిల్లా కల్లి తండాలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా ఆహ్వానించారు మురళి నాయక్ తల్లిదండ్రులు. తమ కుమారుడికి మీరంటే చాలా ఇష్టమని.. దేశ సైనికుడుగా ఉంటూ వీరమరణం పొందిన మురళి నాయక్ ఆత్మ శాంతించాలంటే తమరు రావాలి అంటూ తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. అయితే దీనిపై పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తారో చూడాలి.

**భక్తి భావం ఎక్కువ..**

శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ ఒక తండాలో జన్మించాడు. మురళి నాయక్ కు చిన్ననాటి నుంచే దేశభక్తి ఎక్కువ. అందుకే సైన్యంలో చేరాడు. 2022 డిసెంబర్ 29న అగ్ని వీర్ జవాన్ గా విధుల్లో చేరాడు. 851 లైట్ రెజిమెంట్ లో విధులు నిర్వహించేవాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఆర్మీ అధికారులు మురళి నాయక్ ను నాసిక్ నుంచి జమ్మూ కాశ్మీర్ కు పంపించారు. సరిహద్దు ప్రాంతంలో చొరపాటుదారులతో జరిగిన ఎదురు కాల్పుల్లో 2025 మే నెలలో మురళి నాయక్ వీరమరణం పొందాడు. చిన్నప్పటినుంచి దేశభక్తి ఎక్కువగా ఉన్న మురళి నాయక్.. రైల్వేలో ఉద్యోగం వచ్చిన చేరలేదు. చివరకు సైనికుడుగా చేరి వీరమరణం పొందాడు.

**అంత్యక్రియలకు పవన్ హాజరు..**

అప్పట్లో ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన మురళి నాయక్ అంత్యక్రియలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. మురళి నాయక్ పవన్ కళ్యాణ్ కు వీరాభిమాని. అందుకే పవన్ అప్పట్లో హాజరయ్యారు. మురళి నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున 50 లక్షల రూపాయల సాయంతో పాటు ఐదు ఎకరాల భూమిని ప్రకటించారు. మురళి నాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తామని కూడా మాటిచ్చారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఇచ్చారు కూడా. ఈ నేపథ్యంలోనే మురళి నాయక్ కుటుంబం వైకుంఠ సమారాధన ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఆహ్వానించారు మురళి నాయక్ తల్లిదండ్రులు శ్రీరామ్ నాయక్, జ్యోతిబాయ్. నేరుగా కలిసేందుకు తమకు అవకాశం లేదని.. అందుకే సోషల్ మీడియా ద్వారా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# భారీగా తరలివచ్చిన అభిమానులు

**డిఎంకె పాలనలో ప్రజలకు రక్షణ లేదని విమర్శలు**

**404 కోట్ల స్థిరచరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్ దాఖలు**

చెన్నై,మార్చి30: తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీకి సోమవారంనాడు నామినేషన్ వేశారు. తూర్పు తిరుచ్చి నుంచి కూడా ఆయన పోటీలో ఉన్నారు. పెరంబూర్‌లో నామినేషన్ వేసేందుకు వచ్చిన విజయ్‌ను చూసేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అక్కడకు వచ్చారు. నామినేషన్ అనంతరం పెరంబూర్‌లో ఓపెన్ టాప్ వాహనంలో ప్రచారం సాగించారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని మరోసారి విజయ్ విమర్శించారు. డీఎంకే హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మాదకద్రవ్యాల బెడద ఉందని ఉన్నారు. ఈ దుస్థితికి దుష్టశక్తి డీఎంకే, స్టాలిన్ కారణమని విమర్శించారు. తమిళనాడును తాము కాపాడతామని, సాఫీగా తన జీవితం సాగుతున్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు.

ప్రజలకు తాను అబద్ధాలు చెప్పనని, వంచనకు పాల్పడనని విజయ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వాడకాలతో హింసాత్మక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. డీఎంకే దుష్టశక్తి పాలనలో భద్రత ఉందా? మీ పిల్లలు క్షేమంగా ఉండగలరా? మీరు ప్రశాంతంగా బతకగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లిక్కర్ కార్పొరేషన్ టీఏఎస్ఎంఏసీలో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో భద్రత కానీ, ఉపాధి కానీ లేదని, టీవీకే 'విజిల్' గట్టిగా ఊది డీఎంకేను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇకపోతే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న టీవీకే అధినేత విజయ్ జోసెఫ్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. పెరంబూర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో పొందుపరిచారు. మొత్తం రూ.404.58 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు, వాహనాలు వంటి ఇతర వివరాలనూ పొందుపరిచారు. నగదు రూపంలో తన వద్ద రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు విజయ్ తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.213 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్÷ర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మారుతీ సుజుకీ స్విఫ్ట్, టీవీఎస్ ఎక్స్ఎల్ సూపర్ కూడా ఉన్నట్లు విజయ్ పేర్కొనడం గమనార్హం. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు. తన వద్ద 883 గ్రాముల బంగారం విలువ ఉందని, దాని విలువ సుమారు రూ.1.20 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇవి కాకుండా రూ.198 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు విజయ్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో కొన్ని సొంతంగా కొనుగోలు చేసినవి కాగా.. మరికొన్ని వారసత్వంగా సంక్రమించినవి ఉన్నాయి. భార్య సంగీత పేరు మీద రూ.15 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. తనకు అప్పులు ఏవీ లేవని తెలిపారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అ÷–దదె ఆదాయాలను తన ప్రధాన ఆదాయ వనరులుగా పేర్కొన్నారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.కు ప్రయత్నించినా బాధితులు ఆవేదనతో రెచ్చిపోయారు. చివరికి పోలీసులు సర్దిచెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. రవీంద్రను కఠినంగా శిక్షించాలని, మౌనికకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా పోలీసులను మౌనిక తరఫు బంధువులు వేడుకున్నారు.

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు. నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. 'రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి. నక్సల్స్.. చిన్న పిల్లలకు తుపాకులు, ఆయుధ సామాగ్రి ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల యువత జీవితాలను నక్సల్స్ నాశనం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. విద్య, వైద్య, మౌలిక వసతులను కూడా నక్సల్స్ ధ్వంసం చేస్తున్నారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం.. రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగలబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెందింది. ఇందిరా గాంధీ వల్లే మావోయిస్టు పార్టీ అన్ని ప్రాంతాలకు విస్తరించిందని అమిషా ధ్వజమెత్తారు.

## మూలపోర్టు పట్ల కూటమి నిర్లక్ష్యం

**మాజీమంత్రి బొత్స విమర్శలు**

అమరావతి,మార్చి30(ఆర్ఎన్ఎ): కూటమి నేతలు స్వార్థంతో వ్యవహరిస్తున్నారని వైసిపి మాజీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. వైసిపి హయాంలో నాలుగు పోర్టుల నిర్మాణం చేపట్టామని, ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనే ఈ సభ పెట్టామని అన్నారు. ఈ సందర్భంగా నౌపాడ, శ్రీకాకుళం జిల్లా లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మూలాపేట పోర్టు రాష్ట్ర అభివృద్ధికి కీలమని, వలసలు నివారించేందుకే మూలాపేట పోర్టును మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డి నిర్మించారని, తమ హయాంలోనే 70 శాతం పోర్టు నిర్మాణం జరిగిందని బొత్స తెలియజేశారు. జగన్ కు క్రెడిట్ వస్తుందనే పనులు నిలిపివేయడం దారుణమని విమర్శించారు. రైతులకు కనీసం ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని, పేరుకే సూపర్ హిట్, ఒక్క పేదవాడికి న్యాయం జరగలేదని మండిపడ్డారు. పోర్టు చూస్తామంటే టిడిపికేంటి బాధ టిడిపి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వాన్ని ఎందుకు ఆపుతున్నారు? భయంతో ఎన్నాళ్లు పాలిస్తారు? అని ప్రశ్నించారు. విశాఖకు డేటా సెంటర్ ను ఎవరు తెచ్చారో అదానే చెప్పారని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

## అమెరికాకు స్పెయిన్ షాక్


**గగనతలంలో విమానాలకు అనుమతి నిరాకరణ**

న్యూఢిల్లీ,మార్చి30(ఆర్ఎన్ఎ): అమెరికా విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు స్పెయిన్ ప్రకటించింది. ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో పాలు పంచుకొనే విమానాలను అనుమతించమని ఆ దేశ రక్షణ మంత్రి మార్గరెటా రొబెల్స్ సోమవారం వెల్లడించారు. ఇరు దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సైనిక స్థావరాలను పశ్చిమాసియా ఘర్షణల కోసం వినియోగించడాన్ని ఇప్పటికే స్పెయిన్ నిరాకరించింది. 'ఇరాన్ యుద్ధానికి సంబంధించిన కార్యకలాపాల కోసం మిలిటరీ స్థావరాలు లేక గగనతలాన్ని వియోగించడానికి అనుమతి ఇవ్వబోం. ఏక పక్షంగా, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా ప్రారంభించిన యుద్ధంలో సహకరించకూడదని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిలో భాగంగానే తాజా ప్రకటన వచ్చింది' అని రక్షణ, ఆర్థిక మంత్రులు స్థానిక మీడియాలో వెల్లడించారు.

## అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు ఊరట

**నాన్‌బెయిలబుల్ వారెట్ రద్దు చేసిన కోర్టు**

రాజమహేంద్రవరం: వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు జిల్లా కోర్టులో ఊరట లభించింది. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో లక్ష్మీదుర్గపై జారీ చేసిన నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను న్యాయస్థానం రద్దు చేసింది. 15 రోజులకు ఒకసారి పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని.. పాస్ పోర్ట్ స్వాధీనం చేయాలని లక్ష్మీకి ఆదేశాలు జారీ చేసింది కోర్టు. ఈ సందర్భంగా డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల రక్షణపై కాకినాడ జిల్లా ఎస్పీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించింది. తనపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని లక్ష్మి ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆమె అభ్యర్థనపై సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తీర్పు వెలువరించారు.అయితే, తీర్పు అనంతరం డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబం తరఫు న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'నాన్ బెయిలబుల్ వారెంట్ రీకాల్ చేసినంత మాత్రాన కేసు బలహీన పడినట్లు కాదు. మా న్యాయపోరాటం ఆగదు. నిందితులు తప్పించుకోలేరు, శిక్ష తప్పదు.

# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

భూ సమస్యలు పరిష్కారం చేయాలి

రైతు సంఘం ఆధ్వర్యంలో

వైరా వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న పరిశీలన

తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన -వినతి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి అని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి అని,భూ భారతి పోర్టల్ లో సాధాబైనమా దరఖాస్తులు పరిష్కారం చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, ఇతర భూ సమస్యలు పరిష్కారం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినితి పత్రం అందజేశారు. తెలంగాణ రైతు సంఘం బృందం వైరా వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న రైతులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు మాట్లాడుతూ మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి పది రోజుల గడిచిన నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయలేదు అని దీని మూలంగా మొక్కజొన్న సాగు చేసిన రైతులు కు మద్దతు ధర లభించక క్వింటాళ్ల కు ఏడు ఎనిమిది వందల రూపాయలు నష్టపోతున్నారు అని అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది అని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం మరింత ఆలస్యం అయితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కూడా రోడ్ల పై కుప్పలు పోసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు అని వైరా మండలం లో ధాచ్చపురం గన్నవరం గరికపాడ్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని కోరారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్ లో రైతులు ఎదురు కొంటున్న సమస్యలు పరిష్కారం చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, సాదిభైనమా లో దరఖాస్తులు పరిష్కారం చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ నిషేధిత జాబితాలో ఉన్న రైతుల భూములను ఆ జాబితాలో నుంచి తొలింగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్ తెలంగాణ రైతు సంఘం నాయకులు గాలి అరుణ ఎస్ కె రెహానా హరి వెంకటేశ్వరరావు కామినేని రవి వెంపటి రాజా యనమద్ది రామకృష్ణ నర్వనేని సత్యం చింత నిప్పు చంద్రరావు నల్లమల కోటేశ్వరరావు గుమ్మా మురళి చిత్తారు మురళి మాడపాటి రాజేష్, శీలం వెంకటరెడ్డి శీలం వెంకట నారాయణ రెడ్డి చిత్తారు కృష్ణ రామారావు శ్రీనివాసరావు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



## గ్యాస్ కొరతతో పడి కాపులు కాస్తున్న జనం

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి** నాంపల్లి మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా నుండి గుర్రంపూడ్ రోడ్డు వరకు వెళ్లే రహదారిలో హెచ్ పి గ్యాస్ కార్యాలయం వద్ద ప్రజలు అధిక సంఖ్యలో గుమి కూడడంతో రద్దీగా మారడంతో వాహనదారులకు, పాదచారులకు చాలా ఇబ్బంది కలగడం జరిగింది. గృహాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్ కొరతగా ఉందన్న ప్రచారంలో ప్రజలు, వాహనచోదకులు బారులు తీరారు. మహిళలు సైతం ఎండలో ఉదయం నుంచి గ్యాస్ కోసం పడిగాపులు కాస్తున్నారు. పోలీసుల బందోబస్తు నడుమ సీరియల్ ప్రకారం జనాలను గ్యాస్ కొనుగోలుకు పంపిస్తున్నారు.

## అంగన్వాడి సెంటర్లో సమస్యలను పరిష్కరించాలి

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు డి వెంకటేష్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** అంగన్వాడి సెంటర్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా మహానాడు అధ్యక్షులు బి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఎంపీడీవో సోమలింగంకు తాసిల్దార్ వెంకటేశ్వర్లకు నాయకులతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌడపూర్ మండలంలో ఉన్న అంగన్వాడి సెంటర్లలో కనీస వసతులు కరువయ్యాయని తాగునీరు మరుగుదొడ్లు లేక అంగన్వాడీ టీచర్లు ఆయలు ప్రతిరోజు సెంటర్కు వచ్చే గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని వారు సూచించారు. ఇట్టి సమస్యలను అధికారులు స్పందించి పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రమేష్, యువజన సంఘాల నాయకులు బోయిని బాలరాజ్ కుమ్మరి రామకృష్ణ శ్రీను అంజయ్య పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడవెల్లి లో సివిల్ రైట్స్ డే



**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు పాల్గొని గ్రామస్థులకు పౌర హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని వాటిని వినియోగించుకోవాలని, సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. చట్టాన్ని, హక్కులను దుర్వినియోగం చేయొద్దు అని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ హసన్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి రాగి చలమయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగపరుచుకోవాలి

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రములోని అంగన్వాడీ కేంద్రంలో ఈసిసిఈ డే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాలు, రంగులు, దిశలు ఆటల రూపంలో నేర్పించారు. పిల్లలు పాటలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరం మల్లిఖార్జున్ మాట్లాడుతూ..6 సంవత్సరాలుకు పిల్లలను అంగన్వాడి కేంద్రాలు పంపాలని, పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసేనా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ సరిత,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మహేశ్వరంలో భారీఎత్తున హాషీష్ ఆయిల్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఒరిస్సా నుండి హైదరాబాద్ కు అక్రమంగా తరలిస్తున్న కోటి రూపాయల విలువ చేసే 9.402కిలోల హషీష్ ఆయిల్

కోటి రూపాయల విలువైన హషీష్ ఆయిల్ స్వాధీనం -- ఒకరి అరెస్ట్

డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి--– మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)** రంగా రెడ్డి జిల్లా:మహేశ్వరం పోలీసులు మరియు స్పెషల్ ఆపరేషన్ టీమ్ (SOT) బృందం సమిష్టిగా నిర్వహించిన తనిఖీలలో భారీగా హషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. విలేకరుల సమావేశంలో మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఒరిస్సా నుండి హైదరాబాద్కు అక్రమంగా తరలిస్తున్న దాదాపు 9.402 కిలోల హషీష్ ఆయిల్ (గంజాయి ద్వారా తయారు చేసే నూనె)ను పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ. 1 కోటి రూపాయలు ఉంటుందన్నారు.

**నిందితుల వివరాలు:** A-1: కొరాబు చాంటి బాబు (35 సంవత్సరాలు) -- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా నివాసి(అరెస్ట్)ఎ–2: రాజారావు (ఒరిస్సా) -- పరారీలో ఉన్నారు ఎ–3: గుర్తుతెలియని వ్యక్తి -- పరారీలో ఉన్నారు ఎ–1 చంటి బాబు, ఎ–2 రాజారావు వద్ద నుండి ఈ డ్రగ్స్ను సేకరించి హైదరాబాద్లోని గుర్తుతెలియని వ్యక్తులకు సరఫరా చేయడానికి ప్రయత్నించాడు. మార్చి 29 సాయంత్రం మహేశ్వరం గేట్ బస్ స్టాప్ వద్ద నిలబడి ఉన్న సమయంలో పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 10 పాలిథిన్ కవర్లలో ఉన్న హషీష్ ఆయిల్ మరియు 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు చంటి బాబుపై గతంలో ఆంధ్రప్రదేశ్లోని కంచరపాలెం, అనకాపల్లి, విశాఖపట్నం ప్రాంతాలలో 4 కేసుల్లో నిందితుడు,( చీణూూ) కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి ప్రజలకు ఈవిధంగా విజ్ఞప్తి చేశారు..యువత మరియు విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా , తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని కోరారు. డ్రగ్స్కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే మహేశ్వరం జోనల్ కంట్రోల్: 8712662664 లేదా ఊఝుశ్రీ 100కు సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్లో ప్రతిభ కనబరిచిన అధికారులను పోలీస్ కమిషనర్ శ్రీ జి. సుధీర్ బాబు,ఐపిఎస్ మరియు ఇతర ఉన్నతాధికారులు అభినందించారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి 1,10,016/- విరాళం ఇచ్చిన చీర్ల లక్ష్మయ్య దంపతులు



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వనపర్తి:** వనపర్తి జిల్లాకొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణ వాస్తవ్యులు కీ.శే. చీర్ల దస్తగిరి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చీర్ల జానమ్మ చీర్ల లక్ష్మయ్య దంపతులు కుమారుడు చీర్ల వెంకటయ్య 1,10,016/- ( ఒక లక్ష పది వేల పదహారు రూపాయలు ) విరాళాన్ని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ధూపం నాగరాజుకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ తరపున అర్చకులు జంగం నటరాజ్ చీర్ల లక్ష్మయ్య కుటుంభ సభ్యులను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి పొగాకు అనీల్ కుమార్ , కోశాధికారి విశ్వనాథం గంగాధర్ , ఆలయ పూజారి జంగం నటరాజ్ , నిర్వాహకులు సత్యం సాగర్ , వేముల సుధాకర్ రెడ్డి , లక్ష్మీ నారాయణ యాదవ్ , పబ్బ నరేందర్ గౌడ్ , గోవిందు , కౌన్సిలర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు



## దేవాలయ హుండీ లెక్కింపు

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండలంలో పెద్దనేమీల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం హుండి లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త గుండా వీరన్న, ఆలయ పూజారి కిరణ్, మరియు గుండా విశ్వనాథం, గ్రామ పెద్దలు, భక్తులు అందరు పాల్గొని ఆరు నెలల హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది. ఆరు నెలల కాలంలో మొత్తం రూపాయలు 28 వేల 9 వందల తొంబై నాలుగు రూపాయలు అక్షరములు సుమారుగా 29 వేల రూపాయలు ఉండీ లెక్కింపు లో వచ్చినవి. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## చేవెళ్లలో రోడ్డు ప్రమాదం ..వ్యక్తికి తీవ్ర గాయాలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వికారాబాద్ జిల్లా గిరికా తాండాకు చెందిన కిష్టా నాయక్, మొకిల తాండాలో రాజు నాయక్ వద్ద పని చేస్తూ తన కుటుంబంతో కలిసి స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో హుస్సేన్పూర్ గేట్ సమీపంలో ప్రమాదం జరిగింది. వివరాల ప్రకారం, ఖా 10 జుదీ 4185 నంబర్ గల శాంట్రో కారు రాంగ్ రూట్లో వస్తూ ఎదురుగా వస్తున్న ఖా 34 + 7169 నంబర్ గల హోండా షైన్ బైక్ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్పై కుటుంబంతో ప్రయాణిస్తున్న కిష్టా నాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. ముఖ్యంగా అతని కాలుకు గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పలు గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ తనిఖీ



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంలో రెండు లీటర్ల అక్రమ మద్యం పట్టుకున్నా ఎక్సైజ్ పలు గ్రామాలలో దాడులు నిర్వహించినారు గట్టుసింగారం, ముటాపురం, అమ్మగూడెం, శంకరగిరితండా గ్రామాల్లో దాడులు నిర్వహించారు. సారా అమ్ముతున్న ఒకరిని అదుపులోకి కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. కుసుమంచి మండలం, గట్టుసింగారం గ్రామంలో రెండు లీటర్ల అక్రమ మద్యం పట్టుకున్నారు

# జైపూర్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం





## “అరైవ్ అలైవ్ ఫేజ్-3”లో భాగంగా నిర్వహణ

**జైపూర్ మార్చి 30 (క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “అరైవ్ అలైవ్ ఫేజ్-3” కార్యక్రమంలో భాగంగా జైపూర్ సబ్‌డివిజన్ పోలీసు లు సోమవారం దుబ్బపల్లి ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, “అరైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సులు, కంటి వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలు ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యువకులు, కార్మికులు, విద్యార్థులు ఈ అవగాహనను తమ గ్రామాలు, కాలనీలు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు చేరవేసే దూతలుగా మారాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు హెచ్చరించారు. రాత్రి వేళల్లో వాహనదారులు మరింత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, పాదచారులను గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటూ, అందరి సహకారంతో రామగుండం కమిషనరేట్‌ను ప్రమాదరహిత ప్రాంతంగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ, ఎస్ఐ రాజశేఖర్ తదితర పోలీసులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సాధికారతకు కొత్త దిశ...జీఎల్ఆర్ఏ ఇండియా మహత్తర ప్రాజెక్ట్ ప్రారంభం



**కూకట్ పల్లి, మార్చి 30 (క్రైమ్ మిర్రర్) :** భారతదేశంలో అణగారిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న జీఎల్ఆర్ఏ ఇండియా మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేసింది. 1966లో జీఎల్ఆర్ఏ గ్లోబల్ అనుబంధంగా స్థాపించబడిన ఈ లౌకిక, లాభాపేక్షలేని సంస్థ దేశవ్యాప్తంగా సేవలందిస్తూ విశ్వసనీయ గుర్తింపు పొందింది. దక్షిణ భారతదేశంలో దివ్యాంగుల సామాజిక సమ్మిళితం, సాధికారతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో జీఎల్ఆర్ఏ ఇండియా ఒక ప్రత్యేక ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్‌ను జర్మనీ ఫెడరల్ మంత్రిత్వ శాఖ, డి.ఎ.హెచ్.డబ్ల్యూ సహకారంతో అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా వైకల్యాలున్న మహిళలకు ఆరోగ్య సంరక్షణ, విద్యా అవకాశాలు, సామాజిక భద్రత, జీవనోపాధి మార్గాలు మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించారు. దివ్యాంగుల కోసం మరింత సమ్మిళితమైన, సహాయక వాతావరణం సృష్టించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు. డాక్టర్ దినేష్ జీఎల్ఆర్ఏ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ విక్రమ్ దేవ్ రావు (శివానంద ప్రెసిడెంట్), మీరా రావు (శివానంద సెక్రటరీ), డా. అనంత రెడ్డి (శివానంద సీఈఓ) ఇవారితో పాటు ఎన్టీఆర్ డీ కేంద్ర అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేస ప్రాజెక్ట్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి స్త్రీ–శిశు సంక్షేమ శాఖ నుంచి సిడిపిఓ రేణుక సూపర్‌వైజర్ జ్యోతి హాజరై తమ మద్దతు తెలిపారు. సమాజానికి శక్తివంతమైన అడుగు ఈ ప్రాజెక్ట్ ద్వారా దివ్యాంగుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కాకుండా, వారికి సమాన అవకాశాలు కల్పించే దిశగా సమాజాన్ని ముందుకు నడిపించే ప్రయత్నంగా ఇది నిలుస్తోంది. “సమానత్వం -- సాధికారత -- సమ్మిళితం” అనే లక్ష్యంతో జీఎల్ఆర్ఏ ఇండియా తీసుకున్న ఈ అడుగు నిజంగా అభినందనీయం.




# శాతవాహన పబ్లిక్ స్కూల్ ఆస్తి పన్ను బకాయిల చెల్లింపు

### వన్ టైమ్ సెటిల్‌మెంట్‌తో భారీ ఉపశమనం!

**కూకట్ పల్లి, మార్చి 30 (క్రైమ్ మిర్రర్) :** హెచ్ఎంటి శాతవాహన నగర్ పరిధిలోని శాతవాహన పబ్లిక్ స్కూల్‌కు సంబంధించిన ఆస్తి పన్ను బకాయిల చెల్లింపులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాతవాహన పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వై. నళిని ద్వారా చెల్లించవలసిన రూ. 32,42,975/- భారీ మొత్తాన్ని, హెచ్ఎంటి శాతవాహన నగర్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యవర్గ సభ్యులు ముందుకు వచ్చి చెల్లించారు. ఈ చెల్లింపు సోమవారం డాకెట్ నెం.1425, ఆల్విన్ కాలనీ సర్కిల్–51, కేపీజెడ్, సీఎంసీ పరిధిలో, డీసీ, ఏఎంసీ, టీఐ సమక్షంలో జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటిఎస్) స్కీమ్ ను వినియోగించుకుని, ఈ బకాయి మొత్తాన్ని చెక్కు రూపంలో చెల్లించడం విశేషం. ఈ చర్యతో స్కూల్‌పై ఉన్న పన్ను భారం తొలగి, భవిష్యత్ కార్యకలాపాలకు మార్గం సుగమమైంది. సొసైటీ సభ్యుల సహకారం, సమన్వయం మరోసారి ఆదర్శంగా నిలిచింది. సామూహిక బాధ్యత -- సమయానికి చెల్లింపు -- సంస్థకు నూతన ఊపిరి తెచ్చింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తుంది

### టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 30 (క్రైమ్ మిర్రర్) :** సామాన్య ప్రజల ప్రతి సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నిన్న బోరబండ శివయ్య బస్తీలో పర్యటించిన ఆయనకు స్థానికులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు, అక్కడ చెత్త వేయడం పైన ప్రజలు రమేష్ కి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన అప్పుడే రైల్వే ఉన్నతాధికారులకు, మున్సిపల్ అధికారులకు ఆయా సమస్యలను పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడారు. ఈ విషయమై సోమవారం సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ ని వ్యక్తిగతంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బోరబండ రైల్వే స్టేషన్ పరిధిలోని ఖాళీగా ఉన్న స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి రక్షణ కోసం సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని దీంతోపాటు వీధిదీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడినుండి చెత్త డంపింగ్ ను తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రైల్వే జిఎం శ్రీవాస్తవ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి తగిన ఏర్పాట్లను చేయాలని అధికారులని ఆదేశించారని బండి రమేష్ పేర్కొన్నారు. అలాగే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గతంలో బోరబండ రైల్వే స్టేషన్ కు ఆర్టిసి బస్సులు నడిచేవని వీటిని నిలిపియడంతో ప్రస్తుతం ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మళ్ళీ బస్సులను స్టేషన్ వరకు నడపాలని ఆర్టీసీ వారిని విజ్ఞప్తి చేశారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### సన్న బియ్యం పంపిణితో ప్రతీ పేదవాడి ఆకలి తీరింది

### ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చి 30 (క్రైమ్ మిర్రర్) :** గత ఏడాది ఉగాది కానుకగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వి.శ్రీనివాస్ అనే వికలాంగుని కుటుంబం వారి ఇంటికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, సన్న బియ్యంతో భోజనం వండి వడ్డించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సన్న బియ్యం బువ్వతో సి.ఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. గత ఏడాది నుండి రేషన్ దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణి రేషన్ దుకాణాల ద్వారా నిరంతరాయంగా జరుగుతోందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఇంటికి పిలిచి సన్నబియ్యంతో అన్నం వండి అందించిన శ్రీనివాస్, మాధవి దంపతులను వెంకటేష్ గౌడ్ శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, సి హెచ్.భాస్కర్, పోశెట్టిగౌడ్, ఖాజా, రవీందర్, వివేక్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

### బాధిత సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన, గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలను, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్వయంగా విని స్పందించారు. ప్రజలకు న్యాయం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని, ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన, మొత్తం 45 మంది బాధితులు తమ వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, ఇతర సామాజిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును జిల్లా ఎస్పి పవార్ శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆలస్యం లేకుండా, పరిష్కరించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పి పవార్ పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు ఆయన సూచించారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# కార్మిక గొంతుకలపై ఉక్కుపాదం దారుణం!

## ఖైదీల కంటే హీనమా? అర్ధరాత్రి వేళల్లో ఆశా వర్కర్ల ఇళ్లపై పోలీసుల 'దాడులు'!

### సిఐటియు ఆధ్వర్యంలో బాలానగర్ లో నిరసనలు

**బాలానగర్, మార్చి 30 (క్రైమ్ మిర్రర్) :** తమ న్యాయమైన హక్కుల కోసం, కడుపు ఆకలి తీర్చుకోవడం కోసం ప్రశ్నిస్తున్న ఆశా వర్కర్లను, కార్మిక నాయకులను అక్రమంగా నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్టయని సిఐటియు బాలానగర్ మండల కమిటీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కార్మికులు ప్రభుత్వ మొండి వైఖరిని, పోలీసుల అత్యుత్సాహాన్ని ఖండించారు. ఖైదీల కంటే హీనంగా పోలీసులు కార్మికుల పట్ల ప్రవర్తనే ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అనిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఖాకీలను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తోందని మండిపడ్డారు. పోలీసులు దొంగలను పట్టుకున్నట్లుగా, అర్ధరాత్రి వేళల్లో కార్మిక నాయకుల ఇళ్లపైకి వెళ్లడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని వారు ప్రశ్నించారు. నిద్రపోతున్న మహిళా వర్కర్ల ఇళ్లకు వెళ్లి చుట్టుపక్కల వారిని విచారిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం




అత్యంత హేయమైన చర్యయని విమర్శించారు. కార్మికులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారనే కనికరం కూడా లేకుండా పోలీసులు పదేపదే రావడం వల్ల, యజమానులు ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారని, దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని నిలదీశారు.

**ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?:** హక్కుల కోసం గళమెత్తడం నేరమా? అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులు, పోలీసు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, ఇది కేవలం ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని వారు హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలా మారి సామాన్య కార్మికులను వేధించడం ఆపకపోతే, రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. నిర్బంధాలతో భయపెట్టాలని చూస్తే తిరుగుబాటు తప్పదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిత, సబియా, భాగ్యలక్ష్మి, రేవతి, సోమలత, విజయలక్ష్మి, పుష్ప,తదితరులు పాల్గొన్నారు.



## చిత్తారమ్మ దేవాలయంలో ఏప్రిల్ 1న శ్రీ మహాలక్ష్మి యాగం

### భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలి

### బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, మార్చి 30 (క్రైమ్ మిర్రర్) :** లోక కల్యాణం, ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ, లక్ష్మీ అమ్మవారి తిరు నక్షత్రం సందర్భంగా కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో ఉన్న చిత్తారమ్మ దేవాలయంలో ఏప్రిల్ 1వ తేదీన భారీ ఎత్తున శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహించనున్నారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఏప్రిల్ 1వ తేదీ, ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు నిరంతరాయంగా యాగం కొనసాగుతుంది. ఈ యాగాన్ని అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ప్రత్యేకంగా అర్చకులు విచ్చేస్తున్నారు. ఐదు క్వింటాళ్ల పసుపుతో భారీ రాశిని ఏర్పాటు చేసి, దానిపై లక్ష్మీ యంత్రాన్ని ప్రతిష్టించి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో, భారీ స్థాయిలో ఈ మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించేందుకు సంకల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునికి ఘన సన్మానం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం అసోసియేషన్ హాల్ నందు నూతనంగా ఎన్నికైన స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి రాజగోపాల్ హాజరై ప్రసంగించారు ఆయన మాట్లాడుతూ ఖమ్మం నుంచి స్టేట్ బార్ కౌన్సిల్ కు ఒక సభ్యుడు ప్రాతినిధ్యం వహించడం సంతోషకరమని న్యాయవాదుల సమస్యల పట్ల వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తపరుస్తూ నూతనంగా ఏర్పడిన బార్ అసోసియేషన్ నూతన బార్ కౌన్సిల్ నెంబర్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ సభ్యుడిని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ లాలు జాన్ పాషా పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం

### అందజేసిన పులిపలుపుల రాములు గౌడ్



క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పులిపలుపుల రాములు గౌడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి రూ.30,000/వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును ప్రత్యేకంగా కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను మరియు పెద్దలను ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. పెద్ద మనసుతో పాఠశాల పురోభివృద్ధికి తోడ్పడిన రాములు గౌడ్ అలాగే ఈ కార్యక్రమంలో భాగస్వాములైన మహేష్,రాంబాబు నవీన్ లకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆపదకాలంలో ఆసరాకు సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు సిద్ధం



### వేసవిలో పశుగ్రాస కొరత అధిగమించడానికి పశుపోషకులకు మంచి అవకాశం.

### డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్

**కోదాడ, మార్చి 30 ( క్రైమ్ మిర్రర్ ):** పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాల అందుబాటులో ఉన్నాయి కావున పశుపోషకులు సద్వినియోగం చేసుకోగలరని ప్రాంతీయ వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య అన్నారు. అనంతరం డాక్టర్ పి పెంటయ్య మాట్లాడుతూ వేసవి వస్తుందంటేనే పశుపోషకుల గుండెల్లో భయం మొదలవుతుంది. భగ భగ మండే ఎండలతో పోటీగా మండే గడ్డి ధరలకు, గడ్డి కొనలేక, పశువుల్ని బైట తోలి మేపడానికి పచ్చిక లేక, ఎండ తాకిడి ఒక వైపు రోడ్డు ప్రమాదాలు, కరెంట్ తీగలు నీరు నిండిన బావులు ఒక వైపు పశువుల ప్రాణాలు తీయడానికి సిద్ధంగా ఉండడమే భయానికి కారణం. ఇలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించడానికి పంట కోయగానే భూమి వనరులు ఉన్న పశుపోషకులు గడ్డి జొన్న పెంచుకొని వేసవిలో గడ్డికొరత అధిగమించడానికి ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పశువైద్యశాలల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచింది అన్నారు. అన్ని కాలాలను తట్టుకొని పెరిగే ఈ గడ్డి జొన్న భూమి ఉన్న రైతులతో పాటు భూమిలేనివారు కౌలు భూమిలో కూడా వేసుకోవచ్చని గడ్డి కొనడం కంటే పెంచిన ఖర్చు చాలా తక్కువని సూచించారు. ప్రత్యేకమైన పశు గ్రాస జొన్న గడ్డి పశువులకు కావలసిన శక్తి పీచు ఇతర మూలకాలు కలిగిన బలమైన పచ్చిమేత అని ఏపాటి కొద్దిగా సౌకర్యాలున్నా రైతులు ఆలస్యం చేయకుండా గడ్డిజొన్న సాగుచేసుకోవాలని అన్నారు. పశువుకి ఆరోగ్యం, పాలదిగుబడి పుష్కలం, రైతుకేమో అదనపు ఆదాయం పశోషకులకేమో ఖర్చు తగ్గి లాభాలను పెంచే పచ్చి పశుగ్రాసాన్ని ప్రతి ఒక్కరూ వేసుకోవాలని సూచించారు. 5 కిలోల ప్యాకింగ్ తో ఉన్న గడ్డి జొన్నలు అసలు ధర కాగా. రూ 435/ కాగా రూ. సబ్సిడీ పోను. రూ 109 /-అందివ్వడం జరిగిందని చెబుతూ గడ్డిజొన్నలకు వచ్చే రైతులు ఆధార్ కార్డు, చరవాణి నెంబరు తీసుకు రావాలని, ఈ వివరాలను అదే రోజు భారత్ పశుదాన్ అప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని, తద్వారా అంతర్జాలం ద్వారా సైతం ఈ వేసవిలో ఎంత గడ్డి అదనంగా పెంచారు ఎన్ని పశువులకు లబ్ధి చేకూరింది అన్న విషయాలు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది అన్నారు.పశుపోషకుల అవగాహనా కార్యక్రమములో కోదాడ మండల పశువైద్యాధికారి డా బుక్యా మధు, సిబ్బంది రాజు, సాగర్, రాజేష్ వివిధ మండలాల పశుపోషకులు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండలంలో ఒంటిపూట బడుల పెంచిన సమయాన్ని తగ్గించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ పెనుబల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఒంటిపూట బడుల సమయాన్ని పెంచడం సరికాదని వేసవి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర విద్యాశాఖ ఒంటి పూట బడులను పెడితే రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులకు భిన్నంగా మధ్యాహ్నం



1:30 వరకు పాఠశాలలు పనిచేయాలని అధికారులు ఆదేశిస్తున్నారు ఇది సరైనది కాదని అన్నారు. అలాగే చిన్న చిన్న విషయాలకు సైతం ఉపాధ్యాయులకు షో నోటీసులు ఇవ్వడం సస్పెండ్ చేయడం వంటివి డీఈఓ వైపు నుంచి ఉన్నాయని ఒకటి రెండుసార్లు మందలించి తరువాతల చర్యలు తీసుకుంటే బాగుంటుందని డీఈఓ ఉపాధ్యాయులతో చనువుగా ఉంటూ విద్యార్థులు అత్యధిక ఫలితాలు తీసుకురావడానికి చొరవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ జిల్లా నాయకులు లోకేష్, లోహిత్ కుమార్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామసభలో బగ్గుమన్న పాత కక్షలు. కర్రలతో ఇరువర్గాల దాడి

**కోదాడ, మార్చి 30 ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని అడ్లూరు పునరావాస కేంద్రంలో జరిగిన గ్రామసభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి గత గ్రామసభలో చర్చించుకున్న విషయాల పురోగతిపై సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్ గువ్వల శిరీష అధ్యక్షుతన జరిగిన సమావేశంలో గ్రామంలోని పలు అంశాలపై చర్చిస్తుండగా వాగ్వాదం చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఉపసర్పంచ్ తన అనుమతి లేకుండా నిధులు ఎలా విత్ డ్రా చేస్తారని ఆరోపించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ జాయింట్ చెక్ పవర్ అంశం, గ్రామంలోని దేవాలయ నిర్మాణం, ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన అంశాలపై ఇరు వర్గాలకు తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను అదుపు చేసి చదరగొట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఆశలపై అక్రమ హౌస్ అరెస్టుల నిర్బంధాన్ని వ్యతిరేకించండి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో సోమ వారం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్ల పైన నిర్బంధకాండను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా రాస్తారోకో రెండు గంటల పాటు వాహనాలు ఆపి నినాదాలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సి ఐ టి యు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నంక ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని శాంతి యుతంగా చేస్తున్న కార్యక్రమాలను హౌస్ అరెస్టులతో అక్రమ అరెస్టులతో నిర్బంధ కాండ విభజిస్తుందని ఆమె అన్నారు. తక్షణమే ఆశలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కనీస వేతనం అమలు చేయాలని లేనియెడల ఆశ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, శోభ, యాదమ్మ, రజిత అంజమ్మ, అరుణ, జ్యోతి సైదమ్మ, పద్మ, కౌసల్య, లక్ష్మమ్మ, సునీత,, విజయలక్ష్మి, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 30-3-2026


# డ్రగ్స్ పై కఠినంగా వ్యవహరిస్తాం ఏసిపి శ్రీనివాస్

## కష్టపడి బాగా చదవాలి సిఐ నరేష్

## దేశ చరిత్రను యువత తెలుసుకోవాలి సిఐటియు నేత కె. రాజయ్య

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఐటిఐ లో ఫ్రీ మెడికల్ క్యాంప్



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 30** సోమవారం బీరంగూడ కమాన్ దగ్గర గల ప్రభుత్వ ఐటిఐ లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సిఐటియు, ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సెమినారు, మెడి స్టార్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రామచంద్రపురం ఏసిపి శ్రీనివాస్ గారు హాజరై ఆయన మాట్లాడారు, మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... యువతి, యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ఎంతటి వారైనా ఉపేక్షించమని, డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు చిన్న భిన్నం అవుతాయని, జీవితంలో బాగుపడరని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్ పై సమాచారం ఏమన్నా ఉంటే పోలీసులకు వెంటనే తెలియజేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ వల్ల మీ జీవితాల పాటు, కుటుంబ సభ్యుల జీవితాలు కూడా చిన్న భిన్నం అవుతాయని, ఎందుకు పనికిరాకుండా అవుతార ని ఏసిపి శ్రీనివాస్ అన్నారు, యువతీ యువకులు మీ కలలను సహకారం చేసుకోవాలని ,చేడు అలవాట్ల కు పడకూడదని ఆయన సూచించారు.అమీన్పూర్ సిఐ నరేష్ గారు మాట్లాడుతూ యువతీ, యువకులు బాగా కష్టపడి జీవితంలో స్థిరపడాలని, మంచి ఉద్యోగాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి చదువుతనే భవిష్యత్తులో సుఖపడగలర ని ఆయన అన్నారు. చదివే వయసులో ఇతర చెడు అలవాట్ల గురి కావద్దని ఆయన సూచించారు.సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె. రాజయ్య మాట్లాడుతూ దేశ చరిత్రను అందరు అధ్యయనం చేయాలని, తెలుసుకోవాలని ఆయన సూచించారు, గతంలో ఏమి జరిగిందో తెలిస్తేనే భవిష్యత్తులో ఏం చేయగలమో తెలుస్తుందని ఆయన సూచించారు. మన దేశం బ్రిటిష్ వాడు 100 సంవత్సరాలు పరిపాలించాడనీ, మన దేశ సంపదను కొల్లగొట్టాడని భగత్ సింగ్ లాంటి వీరులు పోరాడి, ప్రాణ త్యాగం చేసి మన దేశానికి స్వతంత్రం సాధించి పెట్టారని, స్వతంత్ర ఫలితాలు అందరికీ దక్కలేదని, స్వతంత్ర ఫలితాలు అందరికి తగ్గేటట్లుగా, విద్య, వైద్యం అందరికీ అందరికీ ఉచితంగా అందాలనీ, పోరాడాలని, పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన సూచించారు. ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలో ఉన్న ఐటీలకంటే ఇప్పుడున్న ప్రభుత్వము ఐటీలను అప్డేట్ చేస్తుందని ఏటీసీలను ఏర్పడి చేసిందని ఆయన అన్నారు అడ్వాన్స్ టెక్నాలజీనే విద్యార్థులు ఉపయోగించుకోవాలని బాగా కష్టపడి ఉద్యోగాలు సంపాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్, సిఐటియు నాయకులు పిల్లి శ్యాంసుందర్, మధు, డివైఎఫ్ఐ ఏరియా కన్వీనర్ హరినాథ్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు లాలు, సాయికుమార్, అశ్విని, ఐటిఐ అధ్యాపకులు అశోకు, మెడి స్టార్ హాస్పిటల్ సిబ్బంది శశిధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## వెలిమెలలో భూగర్భ జలాల సంరక్షణపై అవగాహన సదస్సు

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 30:** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం వెలిమెల గ్రామంలో సోమవారం భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అధికారులు నీటి వృథాను అరికట్టడం, ఇంకుడు గుంతలు మరియు నీటి కుంటల నిర్మాణాన్ని ప్రోత్సహించడం ద్వారా భూగర్భ జలాలను సంరక్షించవచ్చని తెలిపారు. వ్యవసాయ రంగం అధికంగా భూగర్భ జలాలపై ఆధారపడుతున్న నేపథ్యంలో రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, బిందు సేద్యం వంటి ఆధునిక పద్ధతులను అనుసరించాలని సూచించారు. బోర్‌వెల్ పాయింట్ల ఎంపికలో శాస్త్రీయ విధానాలను అనుసరించాలని, భూగర్భజల శాఖను సంప్రదించాలని సూచించారు.“సేవ్ వాటర్ -- సేవ్ లైఫ్” నినాదంతో కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా భూగర్భ జలాల పరిరక్షణలో విశేషంగా కృషి చేస్తున్న పరిశ్రమలకు అవార్డులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో అధికారులు, రైతులు, మహిళలు, పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో సోమవారం కుంభం సుధాకర్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో విద్యుత్ సమస్యలు తీర్చాలి

### ప్రజావాణిలో బీఎస్పీ వినతి పత్రం



**మందమర్రి, మార్చి 30 (క్రైమ్ మిర్రర్):** మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో మండల ప్రత్యేక అధికారి ఎన్.రాజేశ్వర్‌కు వినతి పత్రం సమర్పించారు.పట్టణంతో పాటు గ్రామాల్లో విద్యుత్ సరఫరా లోపాలు, తరచూ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై ప్రత్యేక అధికారి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత విద్యుత్ శాఖ ఇంజనీర్‌కు, జిల్లా కలెక్టర్‌కు నివేదించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అధికారుల స్పందనపై బీఎస్పీ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు ఎస్కే రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్

### విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా....

### విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి...

### మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి

**చౌటుప్పల్,మార్చి 30,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, నేలపట్లలోని ఎస్సీ హాస్టల్ ను ఒక్కరోజు నిద్రలో భాగంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'హాస్టల్ నిద్ర' కార్యక్రమంలో సోమవారం నేలపట్ల లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి హాస్టల్ అంతటా కలియతిరిగి విద్యార్థుల సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి, వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి దిశానిర్దేశం చేశారు. చదువు వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. హాస్టల్ వార్డెన్ కె. సుధాకర్ కు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా డైనింగ్ హాల్, బాత్‌రూమ్‌లు మరియు వసతి గృహ ఆవరణను నిరంతరం శుభ్రంగా



ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పర్యవేక్షణలో భాగంగా త్రాగునీటి సౌకర్యం,స్టోర్ రూమ్, రికార్డ్ రూమ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన కమిషనర్ అక్కడి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ పర్యవేక్షణలు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.

## శ్రీరామలింగేశ్వరునికి పూజలు చేసిన నూతన ఆలయ కమిటీ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు సోమవారం రోజున శ్రీరామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో



దేవాలయం చైర్మన్ పైళ్ల దామోదర్ రెడ్డి,దేవాలయం డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకోసం డ్రైవర్లకు కంటి పరీక్షలు

- మంచివారికి పోలీసు మిత్రుడు, ఫ్రెండ్లీ పోలీస్.
- నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా ఉంటాం.
- ప్రజల రక్షణలో అనుక్షణం పని చేస్తున్నాం.
- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా



**కోదాడ మార్చి 30 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా, పోలీసుల ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ శిబిరంలో 500 మందికి పైగా డ్రైవర్లు పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలు అందించారు.రోడ్డు భద్రతపై అవగాహన కలిగి, ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్పీ డైవర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్ఐ సుదీర్, కంటి డాక్టర్లు అశోక్ కుమార్, మల్లీశ్వరి, రామతులసి, రామ్ చరణ్, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



**చిలుకూరు మార్చి 30 క్రైమ్ మిర్రర్ :** కోదాడ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ కే రామారావు అధ్యక్షతన చిలుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏర్పాట మీటింగ్ జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా డిసిప్లిన్ కమిటీ చైర్మన్ రెవరెండ్.డాక్టర్.యెషయా వర్తమానం అందించారు. కోరి కమిటీ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ శ్రావణ్ కుమార్ గారు, వర్కింగ్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ గారు, కోరి కమిటీ వైస్ ప్రెసిడెంట్ గుడిబండ ఏషియా గారు, మరియు ఎలక్షన్ కమిటీ సభ్యులు ఎన్నిక నిర్వహించి, ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందించారు నియోజకవర్గంలోని వివిధ మండలాల ఈ అధ్యక్షులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు, చిలుకూరు మండల అధ్యక్షుడు పాస్టర్ రమేష్, అనంతగిరి మండల అధ్యక్షులు పాస్టర్ రాజేష్ , కోదాడ మండల అధ్యక్షులు ూఎ. కొర్నేలి బాబు , కోదాడ టౌన్ అధ్యక్షులు, పాస్టర్ సైమన్ , పాస్టర్ పాల్చారి , నడిగూడెం మండల అధ్యక్షులు ఏసురత్నం గారు, హాజరయ్యారు.

**చిలుకూరు మండల పాస్టర్స్ నూతన కమిటీ సభ్యులు. :-**

గౌరవ అధ్యక్షులు - పాస్టర్ రవితేజ,అధ్యక్షులు - పాస్టర్ ,ఏ అబ్రహం,
వర్కింగ్ ప్రెసిడెంట్ - పాస్టర్ .వి పరమ జ్యోతి సెక్రెటరీ - పాస్టర్ సంతోష్ పాల్
ట్రెజరర్ - పాస్టర్ వై ఇస్మాయిల్. చీఫ్ కోఆర్డినేటర్ - పాస్టర్.ఆర్ జాషువా.
ఎగ్జిక్యూటివ్ నెంబర్ - పాస్టర్ హనాక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ యేసు బాబు.

## ఘనంగా నిర్వహించిన సామ రంగారెడ్డి జన్మదిన వేడుక



### శుభాకాంక్షలు తెలిపిన కొత్తపేట మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్

ఎల్బీనగర్ మార్చ్ 30 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: ఎల్‌బీనగర్ అసెంబ్లీ మరియు మేడ్చల్ రూరల్ జిల్లా ప్రభారి సామా రంగారెడ్డి జన్మదినం సందర్భంగా ఎల్‌బీనగర్‌లోని రంగారెడ్డి కార్యాలయంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామా రంగారెడ్డి కి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని కోరుతూ, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ తో పాటు గడ్డి అన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, జిల్లా నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, అశ్విన్ సింగ్, కొత్త తిరుమల, ర్యాక శ్రీనివాస్, గట్టు మహేష్ కుమార్ మరియు ఎల్బీనగర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 మంగళవారం 31-3-2026

# హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలు అదృశ్యం



**ఎల్బీనగర్ మార్చి 30 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు,వరదయ్య నగర్ కాలనీకి చెందిన చిరబోయిన సత్తమ్మ అనే వృద్ధురాలు చాలా కాలం గా తన కుమారుడైన చిరబోయిన శివధన్ కుమార్ తో కలిసి నివాసం ఉంటుంది. సత్తమ్మకు ఆరోగ్యం సరిగా ఉండడం లేదు, ఈ నెల 23 సోమవారం రోజు ఉదయం 10:30 గంటలకు సత్తమ్మ కుమారుడు శివధన్ కుమార్ బయటికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంటికి వచ్చాడు. ఇంట్లో చూసేసరికి తన తల్లి సత్తమ్మ కనిపించలేదు అని చుట్టుపక్కల వారిని అడగగా ఎలాంటి ఆచూకీ లభించలేదు, అప్పటినుండి నేటి వరకు తన తల్లి సత్తమ్మ తిరిగి వస్తుంది అని ఆశతో ఎదురు చూస్తూ, నేటి వరకు తిరిగి రాకపోయేసరికి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. హయత్ నగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన పాలేరు నియోజకవర్గ టిడిపి పార్టీ అధ్యక్షుడు కొండబాల కరుణాకర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండల కేంద్రం లో తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యం లో 44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం మండల కేంద్రంలోని కొనసాగించారు టీడీపీ పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ పాల్గొని స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు తారకరామారావు పేద బడుగు బలహీన వర్గాలు మహిళలకు రాజ్యాధికారం కట్టబెట్టిన ఘనత వారిదని పలువురు వక్తలు కొనియాడారు రైతులకు పేదలకు వెనుకబడిన వర్గాల వారికి ప్రజాకర్షణ పథకాలను ప్రవేశ పెట్టారని వారన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల వెంకట్రావు వార్డ్ సభ్యులు మల్లీడి భాగ్యమ్మ ఉప్పల వెంకటేశ్వర్లు తెలుగు యువత నాయకులు మల్లెంపాటి లహరిన్ యడ్లపల్లి కార్తీక్ బొల్లికొండహనుమంతు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లీడి నాగేశ్వరరావు మల్లీడి రమేష్ ఆలేటి రంగయ్య రమావత్ శ్రీనివాస్ మద్దినేని హరినాద్ మద్దినేని కోటేశ్వరరావు కేతినేని నరేష్ ఆళ్లనరసింహారావు మల్లీడి బాబురావు ధనియాకుల లక్ష్మినారాయణ బొడ్డుపల్లి రాము జల్లా రామారావు నడ్డి ఉపేందర్ వడ్డూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగడిని సందర్శించిన బిజెపి బీఆర్ఎస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామ పంచాయతీలోని అంగడి(సంతను)ని సోమవారం రోజున సందర్శించిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు. గత రెండు మూడు సంవత్సరాలుగా మూగబోయిన అంగడి క్రయవిక్రయ దారులకు భరోసా కల్పిస్తూ, అంగడిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని నాయకులు కోరారు. అంగడిని పునరుద్ధరించి, వ్యాపారులకు సరైన సదుపాయాలు కల్పించి, అంగడి సంతను మళ్లీ పూర్వ వైభవానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశినాథ్, బండారి సత్యనారాయణ, కొమ్మరాజుల శ్రీను, వార్డ్ మెంబర్ గడ్డం సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, లోడి మహేష్, జెట్ట కిరణ్, బండ లింగస్వామి, లోడి ప్రదీప్, విక్రయ దారులు బర్మా శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# 75 వసంతాల సేవా యాత్ర సుబ్లేడు పల్లె దవాఖానలో మెగా వైద్య శిబిరం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వసుంధర





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పల్లె ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరోసారి సేవా స్ఫూర్తిని చాటుకుంది. ప్రజా పాలన ప్రణాళికల భాగంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరం గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేసింది.ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు ప్రారంభోత్సవంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ మందాడి ఇజ్రాయిల్, నరసయ్య, వైద్య సిబ్బంది పాల్గొని ఈ కేంద్రం అందిస్తున్న సేవలను ప్రశంసించారు.సేవల చరిత్రకు నిలువెత్తు నిదర్శనం. గత 75 సంవత్సరాల క్రితం పైనంపల్లి గ్రామానికి చెందిన గండా నారాయణరావు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలను లక్ష్యంతో ఈ దవఖాన నిర్మాణాన్ని శ్రీకారం చుట్టారు తన సొంత ఖర్చులతో హాస్పటల్లో నిర్మించి ఆనాటి ప్రముఖ డాక్టర్ మరి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పల్లె వైద్యశాల ప్రారంభించడమైనది. ఆ కాలంలో శుభ్రవీడు పల్లె దవాఖానగా పేరుగాంచిన ఈ కేంద్రం క్రమంగా అభివృద్ధి చెందినేటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సతీమణి ఎల్లోడి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తేవడం జరిగింది పల్లెల్లో హాస్పిటల్ లేని రోజుల్లో ప్రారంభమైన ఈ దవాఖాన అనేక కుటుంబాలకు అండగా నిలిచింది కాలక్రమమైన విస్తరించి సేవలను పేదలకు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ విశ్వాసాన్ని సంపాదించింది సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.గత 75 సంవత్సరాలుగా సుబ్లేడు పల్లె దవాఖాన పేద ప్రజలకు నమ్మకమైన వైద్య కేంద్రంగా నిలుస్తోంది. ఎన్నో తరాలుగా వేలాది మంది రోగులకు ఉచితంగా, అందుబాటులో వైద్యం అందిస్తూ గ్రామీణ ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషించింది. వైద్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు, మహిళల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్య సేవలు అందించారు. అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వ దవాఖానలపై నమ్మకం పెంపు,ప్రభుత్వ పల్లె దవఖానాలను ఆదరించండి అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజా పాలనలో భాగంగా గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని అధికారులు సూచించారు. మెగా వైద్య శిబిరంలో సుమారుగా 320 మందికి వైద్య సేవలను అందించారు.75 ఏళ్ల సేవా ప్రయాణం పూర్తి చేసుకున్న సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవిష్యత్తులో కూడా గ్రామీణ ప్రజలకు ఆరోగ్య భద్రతగా నిలవాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి, డాక్టర్ వసుంధర, డాక్టర్ ప్రశాంతి జనరల్ వైద్యురాలు, డాక్టర్ శ్రీవిద్య స్త్రీ వైద్యులు, డాక్టర్ మాలిక్ ఆర్తో ఫిడిషన్, డాక్టర్ రాంబాబు పీడియాట్రిషన్, డాక్టర్ అశ్విని ఆప్తో మోలో జిస్ట్, డాక్టర్ నరేష్ డెంటిస్ట్, గ్రామ మాజీ సర్పంచ్ మందాడి ఇజ్రాయిల్ సుబ్లేడు గ్రామ సర్పంచ్ సంఘ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి సుబ్లేడు గ్రామ కార్యదర్శి రాజ్‌కుమార్ టీఆర్ఎస్ నాయకులు వనవాసం నరసింహారెడ్డి భూక్య రేఖ్యా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు,

# పాటకి చావు లేదు ప్రజా ఉద్యమాలే లక్ష్యంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని సాధించింది పాటే...

## అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఖమ్మం జిల్లా 7వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి

## మహా సభలకు పాల్గొని ఉపన్యాసం ఇస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ మాగి వెంకన్న



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం నుండి నేటి తెలంగాణ మలిదశ ఉద్యమం వరకు పాటతో ప్రాణం పోసి ఉద్యమాన్ని బతికించినటువంటి చరిత్ర అరుణోదయ కళా రంగానికే ఉన్నది అని అసిస్టెంట్ ప్రొఫెసర్ మాగి వెంకన్న అన్నారు ఈరోజు తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఖమ్మం జిల్లా ఏడవ మహాసభలు జరిగాయి ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ నక్సల్బరి శ్రీకాకుళ సాయిధ రైతాంగ పోరాటం వారసత్వంగా పునికిపుచ్చుకొని పాట ప్రయాణం చేసిందని సుబ్బారావు పాణిగ్రాయి జముడికా సంకనేసుకొని ప్రజలను చైతన్యం చేస్తూ ఒగ్గు కథలు బుర్రకథలు వీధి నాటకాలతో దొరల అహంకారాన్ని దెబ్బతీసే విధంగా పాటలతో బుర్రకథలతో సమాజాన్ని మేల్కొల్పి ఉద్యమాల్ని అనేక రకాలుగా రూపొందించిన దాంట్లో పాటే ప్రధాన పాత్ర పోషించిందని వారు అన్నారు 1974లో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) నేతృత్వంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఏర్పడి నేటికీ 54 సంవత్సరాలు పూర్తి అయిందని ఈ 54 సంవత్సరాల సుదీర్ఘ జీవితంలో ఎంతోమంది పాటకు పురుడు పోసి ఉద్యమాలను నిలబెట్టారని అందులో అరుణోదయ రామారావు, కానూరి వెంకటేశ్వరరావు, వై అన్వేషి మరెందరో తమ విలువైన ప్రాణాలను ఈ ఉద్యమానికిఅందించారని వారు అన్నారు. విప్లవోద్యమంలో అనేక ఒడిదుడుకులు ఉన్నప్పటికీ పాటనే పునాదిగా చేసుకొని సాగిన ఉద్యమాలలో పాటను ముందుకు తీసుకువెళ్లారని వారు అన్నారు నేటి సమాజంలో కొనసాగుతున్న రుగ్మతలు నాటి సమాజంలో దొరలకు వ్యతిరేకంగా బండి వెనక బండి గట్టి 16 బండ్లు కట్టి ఏ బండిలో పోతావు కొడకో నైజాం సర్కరోడాఅన్న పాట ప్రజలను రైతాంగాన్ని మేల్కొల్పిందని చైతన్యం చేసిందని అటువంటి పాటలు నేడు కనుమరుగైపోతున్న మాటను పాలకులు తమ ఆధిపత్యం లోకి తీసుకొని ప్రజలను చైతన్య పరిచే పాటలు కాకుండా పాలకులకు వత్తాసు పలికే విధంగా వేదికలను చేసుకొని నడుపుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ రాష్ట్ర నాయకురాలు పి లక్ష్మి జిల్లా నాయకులు వై ప్రకాష్ అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోత్ కిషన్ పోలేప్పంగు నాగయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి అచ్చ ఉప్పలయ్య పోలపొంగ నాగయ్య మాగి విజయ్ గ్రామ కార్యదర్శి పాలవాయి నాగయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేయాలి

## అడ్డగుడూర్ మరియు మోత్కూర్ మండల లబ్ధిదారులు

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మరియు ఈడీ శ్యామ్ సుందర్ లకుకు లబ్ధిదారుల వినతి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 30:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రెండో విడుత దళిత బంధు నిధులను విడుదల చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని మోత్కూర్ మరియు ఆడ్డగుడూర్ మండలాల లబ్ధిదారులు కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 254 మంది దళితులకు రెండో విడతలో రూ.3 లక్షలు జమ చేసినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా మిగతా నిధులు నిలిచిపోయాయని తెలిపారు. రెండున్నరేళ్లుగా పలుమార్లు కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ మరియు ఈడీ అధికారులను కలిసినా స్పందన లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆధార్ నమోదుతో దళిత బంధు లబ్ధిదారులుగా చూపుతూ ఇతర సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో నిధులు విడుదల చేస్తున్నప్పటికీ తుంగతుర్తి నియోజకవర్గాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు.పేదరికంలో జీవిస్తున్న తమకు తక్షణమే గ్రౌండింగ్ పూర్తి చేసి,యూనిట్లు కేటాయించి నిధులు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మరియు అడ్డగుడూర్ మండలాల రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు అందరూ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

### అరైవ్ అలైవ్ కార్యక్రమంతో విస్తృత అవగాహన




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో, అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని, సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలను వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా, పాటించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు, పోలీస్ కళాబృందం చిన్నారుల నృత్యం ద్వారా, ప్రత్యేక అవగాహన ప్రదర్శన నిర్వహించారు. యమధర్మరాజు వేషధారణలో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల సమయంలో, ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు. వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా, హెల్మెట్ ధరించాలని సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ ప్రదర్శనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎస్పీ పవార్ మాట్లాడుతూ, యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల, ప్రమాదాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్డు భద్రతపై సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హమని, అలాంటి చర్యలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోడ్డు భద్రతపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ కళాబృందం సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు ఇతర వాహనదారులు పాల్గొన్నారు.ఖ

# రోడ్ల నిర్మాణంలో నాణ్యతలో రాజీ పడొద్దు..

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు.

### కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ.



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతలో రాజీ పడొద్దని అధికారులను 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ సూచించారు. లిగౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో యువ నాయకులు తుమ్మల యుగంధర్ గారి నాయకత్వంలో స్థానిక జూబ్లీ పుర లో ఈరోజు జరుగుతున్న సీసీ రోడ్డు పనులను వారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. గౌరవ మంత్రివర్యులు తుమ్మల గారి సహకారంతో డివిజన్ ని సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనులు చేస్తున్నామని, జరిగే పనులు పూర్తి నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు సూచించారు. రోడ్లు వేసిన తర్వాత తప్పనిసరిగా క్రమం తప్పకుండా నీళ్లు పోయాలని తెలిపారు. అధికారులను దగ్గర ఉండి పనులను పర్యవేక్షించాలని కోరారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా లోతట్టు ప్రాంతాలు సమం చేస్తూ ఇటు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ప్రజల కోరిక మేరకు ఇట్టి సిసి రోడ్డు కార్పొరేటర్ గారి వినతి మేరకు మంత్రి గారి ఆదేశానుసారం మంజూరు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాజు నవ్య జ్యోతి, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ నాయకులు కాటం యాదయ్య జెట్ట కృష్ణయ్య, ఎమ్మె రామకృష్ణ కన్నం రమేష్ ఓరుగంటి మల్లేశం తదితర స్థానికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై సామ్రాజ్యవాద దాడులు సరికాదు

### యుద్ధ నీతికి విరుద్ధంగా ఇరాన్ లోని లెబనాన్ లో ముగ్గురు జర్నలిస్టులను బలిగొన్న ఇజ్రాయిల్

### టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలో కొవ్వొత్తులతో ర్యాలీ

### యుద్ధనీతికి భిన్నంగా అమెరికా - ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం : టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:మార్చి 30 :** ఇరాన్ లోని దక్షిణ లెబనాన్ లో ముగ్గురు జర్నలిస్టులను యుద్ధ నీతికి భిన్నంగా బలిగొన్న ఇజ్రాయిల్ చర్యలను నిరసిస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ఖమ్మంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ కొనసాగింది. లెబనాన్ లో అమరులైన జర్నలిస్టులు అల్ మాయాదీన్ నెట్వర్క్కు చెందిన ఫాతిమా ఫ్టౌనీ, ఆమె సోదరుడు మొహమ్మద్, అల్-మనార్కు చెందిన అలీ షుయైబ్ కు నివాళులు అర్పిస్తూ అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులు ఉంచారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. జర్నలిస్టులను చంపటం యుద్ధనీతి కాదని, యుద్ధాల్లో జర్నలిస్టులను చంపవద్దని ఐక్యరాజ్యసమితి, జెనీవా కన్వెన్షన్స్ స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ అమెరికా మద్దతుతో ఇరాన్ పై దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ దక్షిణ లెబనాన్ లో ముగ్గురు జర్నలిస్టులను హతమార్చిందన్నారు. సామ్రాజ్యవాద ధోరణితో సాగుతున్న ఈ యుద్ధాలను అరికట్టాలని కోరారు. యుద్ధాలలో జర్నలిస్టులను బలిగొనడాన్ని నిరసించారు. అమరులైన జర్నలిస్టులకు నివాళులు అర్పిస్తున్నట్లు ప్రకటించారు. సంబంధిత జర్నలిస్టులు ప్రయాణిస్తున్న వాహనంపై "ప్రెస్" అని స్పష్టంగా రాసి ఉన్నప్పటికీ ఈ దాడి చేయటం దారుణం అన్నారు. గాజా యుద్ధం ప్రారంభమైన అక్టోబర్ 2023 నుంచి ఇప్పటివరకు దాదాపు 206 మందికి పైగా జర్నలిస్టులు, మీడియా సిబ్బంది ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) లెక్కల ప్రకారం జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన దేశాల్లో ఇజ్రాయెల్ ఒకటిగా నిలిచిందన్నారు. 1992 నుండి ఇప్పటివరకు ఈ ప్రాంతంలో వందలాది మంది విలేకరులు తమ విధి నిర్వహణలో మరణించారని తెలిపారు. ఈ దాడులపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ మీడియా సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ,జర్నలిస్టుల రక్షణ కోసం స్వతంత్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నలుబోల మధుశ్రీ, నాయకులు గోపి, డి. రవికుమార్, ఉపేందర్, కొరకొప్పుల రాంబాబు, రాంబాబు, కిరణ్, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్,నాయకులు అర్షద్, శరత్,షకీల్, సతీష్, ఐఎన్ టీయూసీ నాయకులు నరాల నరేష్,మహాత్మ జ్యోతిబాపూలే సంఘం నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరంగా మారిందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుద్వేల్ ప్రాంతానికి చెందిన కె.జయమ్మకు సీఎం సహాయ నిధి ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలు అందించేందుకు తమవంతు బాధ్యత వహిస్తున్నామన్నారు. సీఎం సహాయ నిధికి ధరఖాస్తులు చేసుకున్న వారికి వెంటనే నిధులు మంజూరైయ్యేలా చూస్తున్నామన్నారు. సరైన పద్ధతిలో అర్హులందరు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రగడంపల్లి శ్రావణ్, సాయిమాలిక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మరి వృత్తిదారులకు కుల భవనం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కుమ్మరి వృత్తిదారుల కోసం కుల భవనం నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ కుమ్మరి సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ నేతృత్వంలో సభ్యులు తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు కుమ్మరి కులానికి ప్రభుత్వం ద్వారా ఎలాంటి కుల భవనం లేదా స్థలం కేటాయించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరి కులాన్ని మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఉన్న ఖాళీ ప్రభుత్వ భూమిని తక్షణమే గుర్తించి, కుమ్మరి వృత్తిదారుల కోసం కుల భవనం నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ భవనం ద్వారా వృత్తిదారులకు శిక్షణ కార్యక్రమాలు, వృద్ధులకు సమావేశ స్థలం, యువతకు అవగాహన మరియు ఉపాధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, కొరుటూరి బాలరాజు,కొరుటూరి నరసింహులు, కొరుటూరి సతీష్, శారాజీపేట గ్రామశాఖ అధ్యక్షులు శనిగరం రవీందర్, మంతపురి గ్రామ శాఖ అధ్యక్షులు కోరుటూరి సిద్ధులు, తేరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నించే హక్కును కాలరాస్తున్నారు



**గండిపేట(క్రైం మిర్రర్):** రాఘవ కన్స్ట్రక్షన్ అక్రమ మైనింగ్‌ను సందర్శించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి సోమవారం కొత్వాల్‌గూడకు రానున్నారని తెలుసుకొని, నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. దాదాపు 300 మంది కార్యకర్తలు రాఘవ కన్స్ట్రక్షన్ వద్దకు చేరుకుని, సంస్థ యజమాని మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అక్కడికి చేరుకుని పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. అనంతరం వారిని పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా స్పందిస్తూ ఇది ప్రజాస్వామ్యంపై దాడ. అక్రమాలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అణిచివేయడం సరికాదు. ప్రజల తరపున పోరాటం కొనసాగుతుంది అని పేర్కొన్నారు.

## మణికొండ ఆర్టీఏ కార్యాలయంలో సర్వర్ డౌన్

### -- గంటల తరబడి నిలిచిపోయిన సేవలు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** మణికొండలోని ఆర్టీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం నుంచి సర్వర్ డౌన్ కావడంతో అన్ని రకాల సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. డ్రైవింగ్ లైసెన్స్, లెర్నర్స్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ వంటి సేవలు నిలిచిపోవడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచే కార్యాలయానికి చేరుకున్న పలువురు అభ్యర్థులు గంటల తరబడి వేచి ఉన్నప్పటికీ, సాంకేతిక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో నిరాశకు గురయ్యారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన వారు ఎక్కువగా ఇబ్బందులు పడ్డారు. సర్వర్ సమస్యపై అధికారులను పలుమార్లు ప్రశ్నించినా స్పష్టమైన సమాధానం లభించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సాంకేతిక లోపాలను సరిచేసి సేవలను పునరుద్ధరించాలని ప్రజలుకోరుతున్నారు. అధికారులు మాత్రం సమస్యను త్వరలోనే పరిష్కరించి సేవలను పునఃప్రారంభిస్తామని తెలిపారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# వట్టినాగులపల్లి భూకబ్జా బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది





**గండిపేట(క్రైం మిర్రర్):** వట్టినాగులపల్లి భూకబ్జా బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వట్టినాగులపల్లి భూకబ్జా బాధితులకు అండగా బీఆర్ఎస్ పరిశీలనకు వెళ్లనున్న కేటీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాల నేపధ్యంలో ప్రనభుత్వంపై పోరాటాన్ని బీఆర్ఎస్ మరింత ఉధృతం చేస్తుందన్నారు. అసెంబ్లీ నుంచి సస్పెన్షన్‌కు గురైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు కేటిఆర్, హరీష్‌రావు నివాసంలో భేటి అయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ క్రమంలోనే వట్టినాగులపల్లిలో వెలుగు చూసిన భూకబ్జా ఉదంతంపై బీఆర్ఎస్ దృష్టిసారించింద. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడిపై వచ్చిన భూకబ్జా ఆరోపణల నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలిపేందుకు కేటీఆర్, హరీష్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం క్షేత్రస్థాయిల పర్యటనకు సిద్ధమైందన్నారు. వట్టినాగులపల్లిలో భూములు కొల్లొయినట్లు ఆరోపిస్తున్న బాధితులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కబ్జాకు గురైనట్లు చెబుతున్న భూములను స్వయంగా పరిశీలించామన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ పోరాటాన్ని ప్రభుతపై ఒత్తిడి పెంచేలా ముందుకు తీసుకెళతామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. అసెంబ్లీ గొంతు నొక్కుతున్నారన్నారు. ఇప్పుడు ప్రజాక్షేత్రంలోనే ప్రభుత్వం తీరును ఎండగట్టేందుకు ఈ పర్యటనను కీలకంగా భావిస్తున్నామన్నారు. ఈ పర్యటనతో రాజకీయంగా దుమారం రేగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, నార్సింగి సర్కిల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్ అధ్యక్షులు నాగరాజు, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....



## ఎంజీఐటీలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు

**గండిపేట(క్రైం మిర్రర్):** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఐఐసీ విభగం ఆధ్వర్యంలో ఏఐ, మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీల నేపధ్యంలో ప్రస్తుత డిజిటల్ పరిస్థితుల్లో సైబర్ సెక్యూరిటీ అవగాహన అనే అంశంపై సోమావారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్‌కు చెందిన సైబర్ వాల్ నెట్ సీఈవో ప్రసాద్ పాలెపు హజరైయ్యారు. అంతర్జాతీయ ఐటీ రంగంలో 27 ఏళ్ల సుధీర్ఘ అనుభవం ఉన్న ఆయన, ఆన్‌లాక్ సైబర్ పొటెన్షియల్ అనే అంశంపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సీఎస్ఈ, ఐటీ, ఈటీ, ఈసిఈ విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు సైబర్ సెక్యూరిటీ సాధనాలపై ప్రత్యేక్ష ప్రదర్శనలు ఇచ్చారు. ప్యాకెట్ అనాలసీస్ కోసం వైర్ షార్క్, పాస్‌వర్డ్ బ్రూట్ ఫోర్సింగ్ కోసం హైడ్రా వంటి టూల్స్‌ను ఎలా ఉపయోగిస్తారో చూపించారు. అలాగే ఎస్‌క్యూల్ ఎటాక్స్, ఫిషింగ్, ప్రిడిక్టబుల్ ఓటిపి ఎటాక్స్ వంటి సైబర్ దాడుల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల ప్రయోజనం కోసం ఒక నెల ఉచిత కోర్సు, బూట్ క్యాంప్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ సెక్యూరిటీ అనేది ప్రతి ఒక్కరికీ అత్యవసరమని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఐటీ--ఐఐసి టీమ్ సభ్యులు డాక్టర్ టి.వి.రాజనీకాంత్, సబిత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నార్సింగి గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ప్రారంభమైన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం

**ప్రజా ప్రతినిధులు అశోక్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణిలు**



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో సోమవారం హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ డాక్టర్ రాకేష్, మెడికల్ ఆఫీసర్ చేశారు. ఆర్‌హెచ్‌సీ నార్సింగి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సంధ్యారాణ , ప్రజాప్రతినిధులు అశోక్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణిలు పాల్గొన్నారు. అర్హులైన పిల్లలకు ధైర్యాన్ని ఇచ్చి ప్రొత్సహించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాక్సినేషన్‌కి 14--15 సంవత్సరాలు దాటిన పిల్లు అర్హులని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ పద్మ, ఎంపిహెచ్ఓ సల్మాన్, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్ శంకర్, నార్సింగి ఆపీసర్లు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు డిఈవో తదితరులు పాల్గొన్నారు. మొత్తం 13 మందికి వ్యాక్సినేషన్ చేయించుకున్నారన్నారు. ప్రతి రోజు గ్రామీణ ఆరోగ్య కేంద్రం నార్సింగిలో వాక్సినేషన్ ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓటరు లిస్టుపై ఆల్ పార్టీల నాయకులతో సమావేశం

**గండిపేట(క్రైం మిర్రర్):** కొంగర కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ చిన్నారెడ్డిలతో రంగారెడ్డి జిల్లా అన్ని పార్టీల నాయకులతో సోమవారం సమావేశం జరిగింది. ఓటర్ లిస్టుపైన జరిగిన సమావేశంలో మాజీ మంత్రి, రాష్ట్ర బీజేపీ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రోరల్ ఇంచార్జ్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, భరద్వాజ, ఇంద్రసేనారెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో బీఎల్‌వో అండ్ బీఎల్ఎలతో ఓటర్ లిస్టు వెరిఫికేషన్ జరుగుతుందని వివిధ పార్టీల నాయకులతో కీలక సమావేశం జరిగిందన్నారు.



# జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు నిల్

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**-- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమవుతున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని దుర్గానగర్‌లో ఆయన స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గా ప్లే స్కూల్ సమీపంలో గత రెండు నెలలుగా ఓపెన్ ?ర్రైడ్రై నేజీ నీరు వీధుల్లో పారుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రాజేంద్రనగర్ అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో పూర్తిగా అభివృద్ధి శూన్యమైందని తీవ్రంగా విమర్శించారు. చిన్న పిల్లలు రోజూ మురుగు నీటిలోనే నడవాల్సిన పరిస్థితి రావడం సిగ్గుచేటని, దోమల పెరుగుదలతో ప్రజలు జ్వరాలు, వైరల్ వ్యాధులతో బాధపడుతున్నా జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు కనీస స్పందన చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ కేవలం ఫంక్షన్లు, షాపుల ఓపెనింగ్‌లకే పరిమితమయ్యారని అన్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న ఈ నిర్లక్ష్య పాలనను మైలార్‌దేవ్‌పల్లి ప్రజలు ఇక సహించరని, రాబోయే ఎన్నికల్లో కంగ్రెస్ నాయకులకు గట్టి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి వచ్చే నాయకులకు ఈసారి ప్రజలు తగిన సమాధానం ఇవ్వడం ఖాయయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడికే రాజు, బొమ్మ రాజు నర్సింహ్మా, బల్లా శ్రీనివాస్‌యాదవ్, అడికే మహేందర్, గుదూరి అంజి, దీకొండ వేణు, వల్లూరి నిఖిల్, వల్లూరి బాబూజీ, కొండాల, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పడుతున్న ఇబ్బందులపై కార్పొరేషన్ కమిషనర్‌కు విన్నవించిన ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు




**గండిపేట(క్రైం మిర్రర్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజనను సోమవారం ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు కలిశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేశారు. మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని సమస్యలపై సుధీర్ఘంగా చర్చించారు. టీం 4 బిల్డర్ వారు అనుమతి లేకుండా ధృడంగా ఉన్న రహదారిని తొలగించి వారి స్వార్థానికి మురుగు నీటి పారుదల డ్రైనేజీ లైన్ వేడం తత్ ఫలితంగా రోడ్డు కాస్తా దెబ్బతినడం జరిగిందన్నారు. ప్రజాధనంతో ఇప్పటికే నాలుగైదు పర్యాయాలు రోడ్డు వేయడం మున్సిపల్ శాఖ నిర్వాహకమని తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి లేకుండా ప్రజలు నివసించే ఇండ్ల మధ్యన రెడీమిక్స్ ప్లాంట్ నడుపుతున్నారన్నారు. పంచవటి కాలనీ పందెంన్వాగు కాస్త మురుగు నీటి సరఫరా డ్రైఏజీగా మారిందన్నారు. అందుకు సంబంధించి స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ లైన్ నుంచి క్రిందికి వేయవలసి ఉండగా అందుకు విరుద్ధంగా వేసుకున్నారని ఆపక్కనే కొత్తగా ఇండ్ల మధ్యలో రెడిమిక్స్ ప్లాంట్ వేయడం కోసం పనులు జరుగుతున్నాయన్నారు. ఈ ప్లాంట్ మొదలైతే స్థానిక వయోజనులకు, పిల్లలకు అందరికీ ఇబ్బందికరంగా అవుతుందని, సంబంధిత విషయమై జోక్యం చేసుకోని ప్రజల సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. వైఎస్ఆర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ రోడ్ త్రవ్వకాలు జరిపి ఆరు నెలలు కావస్తున్న అధికారులు ఉలుకు పలుకు లేకుండా కుంభకర్ణ నిద్రావస్థలో ఉన్నారన్నారు. పోయినీర్ కాలనీలోని పార్కును కాస్తా నర్సరీగా మార్చి అట్టి దాన్ని పడావుకు వేసి అక్కరకు రాకుండా చేశారన్నారు. అందుకు స్పందించి పిల్లలు ఆట, జిమ్ పరికరాలను అమర్చమని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్స్ కౌన్సిలర్ సభ్యులు సీతారాం ధూళిపాళ, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, మహమ్మద్ షేక్ ఆరిఫ్, సుమనళిని, నూకల మంజు తదితరులు పాల్గొన్నారు

# సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా చింతల.రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక...

**- సీపీఐ జిల్లా కార్యదర్శి దండి. సురేష్ వెల్లడి.**

**- జిల్లాలో గత 17 ఏళ్లుగా విద్యార్థి, యువజన, ప్రజా సమస్యలపై సుదీర్ఘ పోరాటాలు.**

**- భవిష్యత్ లో బలమైన ప్రజా పోరాటాతో ఏఐవైఎఫ్,పార్టీనీ బలోపేతం చేస్తా-చింతల.రమేష్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ) ఖమ్మం జిల్లా సమితికి నూతన సభ్యుడిగా ఏఐవైఎఫ్ జిల్లా నాయకత్వ బాధ్యతల్లో ఉన్న రఘునాదపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన చింతల.రమేష్ నీ మార్చి 29 న గిరిప్రసాద్ భవన్ లో జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి దండి.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా చింతల.రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా సమితి సభ్యులుగా గుర్తించి ఎన్నిక చేసినందుకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం.హేమంతరావు గారికి, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ మరియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.చిమ్మపూడి గ్రామం నుండి ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించి గత 17 ఏళు ్లగా విద్యార్థి,యువజన,ప్రజా సమస్యలపై సుదీర్ఘ పోరాటం నిర్వహిస్తున్న తనను పార్టీ గుర్తించి జిల్లా సమితికి ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్ లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అవలంబిస్తున్న యువజన, ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన పోరాటాలను నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానాన్ని ఆయన అన్నారు.జిల్లా సమితికి ఎన్నికైన తనకు శు భాకాంక్షలు తెలియజేసిన పార్టీ శ్రేణులకు,ఉద్యమ సహచరులకు,శ్రేయోభిలాషులకు,ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.